

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 51 • పేజీలు : 8 • గురువారం 21 నవంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు
- ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి..
- ఎస్ఐపీబీ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం
- పీడీయాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు ఆమోదం
- లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం
- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ విభాగం ఏర్పాటు
- అమరావతి సాంకేతిక కమిటీ ప్రతిపాదనలకు ఆమోదం
- స్పోర్ట్స్, పర్యాటక పాలసీలకు ఏపీ కేబినెట్ ఆమోదం
- ఏపీ టవర్ కార్పొరేషన్ ఫైబర్‌గ్రిడ్‌లో విలీనం
- కాంట్రాక్టర్లకు మొబలైజేషన్ అడ్వాన్స్‌ల పునరుద్ధరణ
- దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా..
- చట్టసవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం



## టూరిజం పాలసీకి కేబినెట్
# ఆమోదం

### ఎస్ఐపిబి తొలి సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం

**అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్ఫ్రా ట్రాన్స్పరెన్సీ యాక్ట్ 2019 రిపీల్ చేయాలని ప్రతిపాదించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై చట్ట మిగతా 7లో

## రష్యా గురిలో అమెరికా
# ఎంబసీ..?

- ఆగమేఘాల మీద ఖాళీ చేసిన అగ్రరాజ్యం
- అక్కడ ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి
- నవంబర్ 20న దాడి జరగబోతోందని సమాచారం
- ముదురుతున్న రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం
- అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళం
- ఉక్రెయిన్‌లో అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలికంగా మూసివేత




**అమెరికా,నవంబర్ 20 :** ఉక్రెయిన్లోని తమ రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నటు అమెరికా పేర్కొంది. కీవ్‌లోని తమ దౌత్య కార్యాలయంపై రష్యా బుధవారం భారీ వైమానిక దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమకు సమాచారం వచ్చిందని మిగతా 7లో

## క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

- ప్రజలకు కళ్లమంటలు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు



**న్యూఢిల్లీ,నవంబరు 20 :** దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో మిగతా 7లో

## 'మహా'లో ప్రశాంతంగా ఎన్నికలు

**ముంబై, నవంబరు 20 :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. అయి తే, ప్రస్తుతం మహా ఎన్నికలకు పోలింగ్ మందకొడిగా సాగుతోంది. ఓటింగ్ ప్రారంభమై నాలుగు గంటలైనా 20 శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదు. ఉదయం 11 గంటల వరకూ 18.14 శాతం మాత్రమే మిగతా 7లో



## చిదంబరానికి హైకోర్టులో ఊరట



**న్యూఢిల్లీ, నవంబర్ 20 :** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ మిగతా 7లో

## డిప్యూటీ సీఎం పవన్
# ఆసక్తికర వ్యాఖ్యలు

- చంద్రబాబుకు మాట ఇస్తున్నా..
- మేం చేయాల్సిన పనులపై ఆదేశాలు ఇవ్వాలి
- సీఎం చంద్రబాబు విజన్‌కు తగ్గట్టు పనిచేస్తాం
- సీఎం కలలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నాం
- ఐదేళ్లే కాదు మరో పదేళ్లు చంద్రబాబు సీఎంగా ఉండాలి
- సీఎం చంద్రబాబు స్ఫూర్తిని కొనసాగించాలి



**అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** ఉప ముఖ్యమంత్రి పవన్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. అసెంబ్లీ వేదికగా 150 రోజుల కూటమి పాలన పైన స్పందించారు. సీఎం చంద్రబాబు మిగతా 7లో



## అప్పులపై తప్పుడు
# లెక్కలు

- తప్పుడు ప్రచారం చేయడం ధర్మమేనా
- ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా?
- మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

7లో

## బంగాళాఖాతంలో మరో
# అల్పపీడనం



**అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** ఏపీలో భారీ వర్షాలు కొద్దిరోజుల కిందటే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఏపీ సహా తమిళనాడు, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి.యానాం, మిగతా 7లో

- రేపు దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం
- పశ్చిమ వాయవ్య దిశలో వాయుగుండంగా బలపడే చాన్స్
- శ్రీలంక, తమిళనాడు, కేరళవైపు పయనం
- దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్ష సూచన
- 26 నుంచి 3 రోజులు ఏపీలో వర్షాలు
- తుఫాన్ హెచ్చరికల కేంద్రం డైరెక్టర్

## ప్రజల తరపున
# పోరాడాలి

- రాజీనామా చేసి సగం స్థానాలు గెలవండి..చూద్దాం..!
- మాజీ సీఎం జగన్‌కు బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ లేఖ
- వైసీపీ సభ్యులు ఎమ్మెల్యేలుగా అనర్హులు..
- కనీసం 5 స్థానాలు గెలిచినా ప్రజలు ఆమోదించినట్టేనని సవాల్



**అమరావతి,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** శాసన సభ సమావేశాలకు హాజరై ప్రజల తరపున పోరాడి, ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన మిగతా 7లో

## కర్నూలులో ఏపి హైకోర్టు
# బెంచ్ ఏర్పాటు..?



- ప్రజాగళంలో ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటుకు చర్యలు
- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం
- బెంచ్ ఏర్పాటుకు నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలి
- దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్ట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారు..

**అమరావతి,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం ప్రక్రియ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాగళంలో ఇచ్చిన హామీ మేరకు హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సర్కార్ పేర్కొంది. ఈ మేరకు మిగతా 7లో



## అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో
# గందరగోళం

- ఎనిమిదవ రోజుకు చేరిన ఏపి అసెంబ్లీ సమావేశాలు
- ప్రశ్నోత్తరాల సమయంలో అయోమయం..
- ఈ అయోమయానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే
- అధికారుల తీరుపై స్పీకర్ అయ్యన్న ఆగ్రహం

**అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. సభ మొదలవగానే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలు మిగతా 7లో

## కడప స్టీల్ ప్లాంట్ కోసం
# ఏం చేశావు..!



- పదేళ్లు ఎంపిగా అవినాశ్ చేసిందేమిటి..
- సోషల్ మీడియా సైకోల భరతం పట్టాల్సిందే
- టెంకాయలు కొట్టి నిరసన తెలిపిన షర్మిల..
- ఆ కేసులో అసలు దోషులెవరో కనిపెట్టి శిక్షించాలి
- ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్..

**కడప,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** కడప స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, పదేళ్ల స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రశ్నించారు.పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# వలసల పాఠాలు

యూరప్ ను వలసలు చుట్టుముట్టేస్తున్నాయి.ఈ ఖండంలోని చాలా దేశాలు విల విలలాడిపోతున్నాయి.ప్రభుత్వాలు కూలిపోతున్నాయి. అల్లర్లు, నేరాలు, ఘోరాలు, అశాంతి ఆ దేశాలను అల్లకల్లోలం చేస్తున్నాయి.వీటికి పరిష్కారం లభించకపోగా, మరింత రగిలే ప్రమాదఘంటికలే వినిపిస్తున్నాయి.వలసలు ఏ ఖండానికి,ఏ దేశానికి కొత్తకాదు.ఇతర దేశాల నుంచి అక్రమంగా వలస వచ్చినవారితోనూ,సక్రమంగా వలస వచ్చినవారితోనూ సమస్యలు పెరుగుతూనే వున్నాయి. భారతదేశం కూడా అందుకు మినహాయింపు కాదు.ప్రస్తుత అంశం యూరప్ విషయానికి వస్తే,వలసలు ప్రబలి, రోజుకొకరకమైనదుర్వార్త అక్కడి నుంచి వినాల్సివస్తోంది.ఇప్పటికే ఫ్రాన్స్ లోఅల్లర్లు ఆకాశాన్ని అంటుతున్నాయి.నెదర్లాండ్ లో ప్రభుత్వమే కూలిపోయింది.స్వీడన్ లో ఘర్షణలు లేని రోజంటూ లేదు.స్విట్జర్లాండ్ లో అశాంతి రాజ్యమేలుతోంది. బెల్జియం, జర్మనీలో అల్లర్లు,నేరాలుఘోరాలకుఅదుపే లేదు.మానవతా దృక్పథంతోశరణు ఇచ్చినందుకుయూరప్ మొత్తంమూల్యం చెల్లించాల్సి వస్తోంది.శరణుకోరి ఆ యా దేశాలలో ప్రవేశించినవారి సంఖ్య కోట్లకు చేరుకుంది.వీరంతామిగిలిన సామాజిక సమస్యలను సృష్టించడమే గాక,రాజకీయాలనుప్రభావితం చేస్తున్నారు. ప్రభుత్వాల మనుగడే ప్రశ్నార్థకమవుతోంది.యుద్ధాలు,అంతర్యుద్ధాల కారణంతో యుగొస్లావియా, ఉక్రెయిన్,సిరియా,ఆఫ్ఘనిస్థాన్మొదలైన దేశాలలో బాధపడేవారుయూరప్ దేశాల వైపు వస్తున్నారు.అతి ప్రమాదకరమైన విధానాల్లోసముద్ర ప్రయాణాలు చేస్తూ, కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు.ముఖ్యంగా 2015లో వలసలు పెద్దఎత్తున పోటెత్తాయి.ఆ సంవత్సరాన్ని'వలసల సంవత్సరం'గా అభివర్ణించారు.2007-2011మధ్య కూడా వలసలు పెద్ద సంఖ్యలోనేజరిగాయి.ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదం పెరగడం కూడా వలసలపైనకీలక ప్రభావం చూపించింది,ఇంకా చూపిస్తూనే వుంది.2022నాటికి వలసవచ్చిన జనాభా చూస్తే,జర్మనీలో 10.9మిలియన్లు,స్పెయిన్ లో 5.4మిలియన్లు, ఫ్రాన్స్ లో 5.3మిలియన్లు,ఇటలీలో5మిలియన్లు ఉన్నట్లు సమాచారం.ఒక్క 2022లోనే యూరోపియన్ యూనియన్ లో ఆశ్రమం కోరిన వారి సంఖ్య 6,32,430. అందులో ఆమోదం పొందిన వారి సంఖ్య3.10 లక్షలు.ఇన్నేళ్ల పాటు వచ్చినవారు,వస్తున్నవారిలో అధికారికంగా కంటే అనధికారికంగావచ్చిన వారి సంఖ్య అంచనాలకుమించి వుంటుంది.లక్షల్లో వలసవస్తున్న వీరిని కొన్ని దేశాలు అడ్డుకుంటున్నాయి.జర్మనీ వంటి కొన్ని దేశాలు మాత్రం ఆదుకుంటున్నాయి.పశ్చిమాసియా,దక్షిణాసియా,ఆఫ్రికా నుంచిపెద్ద సంఖ్యలో వలసలు జరిగాయి.అరబ్ విప్లవం తర్వాత టునీసియా, లిబియా, ఈజిప్ట్,యెమెన్, అల్జీరియా వంటి దేశాల నుంచివలసలు వెల్లువెత్తాయి.చట్టవిరుద్ధంగా ప్రవేశించినవారిలో ఎక్కువమంది గ్రీస్ ద్వారా వెళ్లినట్లు తెలుస్తోంది.వలసల ప్రభావం ఆర్థిక, సామాజిక,రాజకీయ వ్యవస్థలపైపడుతోంది.నివాసం,ఉపాధి కల్పించడం ప్రభుత్వాలకు పెనుసమస్యగా మారింది.వివిధ సమాజాల మధ్య సాంస్కృతిక ప్రయాణం పెద్దసవాల్ విసురుతోంది.ప్రస్తుతం యూరప్ లో ప్రముఖంగా కనిపిస్తున్న ఈ జాడ్యం మిగిలిన ఖండాలలోనూ రేపోమాపో శృతిమించకపోదు.భిన్న సంస్కృతులకు,మతాలకు నిలయమై,అనేక దాడులకు ఆలవాలమై,ప్రపంచంలోనేఅతిపెద్ద దేశంగా అవతరిస్తున్న భారతదేశం వలసల విషయంలో,ముఖ్యంగా మిగిలిన దేశాల నుంచి అక్రమంగా చొరబడిన వారి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.యూరప్ వలసల అంశంపై ప్రపంచ దేశాధినేతలు దృష్టి పెట్టాలి.ఆ యా దేశాల అంతర్గత సమస్యలను అరికట్టడంలోనూ,మతోన్మాద ఉగ్రవాదం ప్రబలకుండాచూడడంలోనూ అందరూ కలిసి సాగాలి.యూరప్ అనుభవాలుమిగిలిన ఖండాలకు పెద్దగుణపాఠం!

# వైద్యసేవల్లో సామాన్యులకు వరం:మంగళగిరి ఎయిమ్స్



కిడ్నీ మార్పిడి చికిత్స చేస్తున్న వైద్య నిపుణుల బృందం



ప్రకృతి అందాలనడుమ మంగళగిరి ఎయిమ్స్

ప్రపంచం స్థాయి కేంద్రప్రభుత్వ వైద్య సంస్థ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎయిమ్స్, మంగళగిరి ఆంధ్రప్రదేశ్ తో పాటు దక్షణ భారత దేశంలోని పేషంట్లకు ముఖ్యంగా సామాన్య రోగులకు ఒక అపురూప వరం అని చెప్పక తప్పదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము విభజన హామీ మేరకు కేంద్రం అంగీకరించిన ఈ సంస్థ నిర్మాణానికి ప్రజా సంక్షేమం,ప్రజా ప్రాధాన్యతలు బాగా ఎరిగిన పాలనాదక్షులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏమాత్రం మీనమేషాలు లెక్కించకుండా వెంటనే మంగళగిరి వద్ద 183 ఎకరాల భూమిని కేటాయించటం, దానికి ప్రహరీగోడ, అంతర్గత రోడ్లు, విద్యుత్ లైన్లు రాష్ట్రవాటాగా చెయ్యాల్సిన ఈ పనులు పూర్తి చేసి ఎయిమ్స్కి అప్పగించిన తీరు పరిశీలిస్తే అది సామాన్య రోగుల నుండి అసమాన్యులవరకు ప్రపంచం స్థాయి వైద్యం అందాలనే తపన ఆయనకే చెల్లిందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తారు. అయితే నీటి సరఫరా కూడా ఇవ్వాల్సి ఉండగా ఆత్మకూరు ఛానెల్ నుండి ఎయిమ్స్ వరకు 5కి. మీ పైప్ లైన్ కోసం 7 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించటం జరిగింది. అయితే కలకత్తా చెన్నై జాతీయ రహదారి ద్వారా పైప్ లైన్ వేసేందుకు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నుండి, అలాగే కొంత కొండ తవ్వి పైప్ లైన్ వెయ్యాల్సినందున పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖల నుండి అనుమతులు రావటం ఆలస్యం జరగటం, ఈ లోపు 2019 సం. లో ప్రభుత్వం మారిపోవటం తో పైపలైన్ వెయ్యలేకపోవటం జరిగింది.చుట్టూ కొండలు, దట్టమైన చెట్ల నడుమ ఆహ్లాదకరంగా వుండే ఆ ప్రదేశంలో 950 పడకల సామర్థ్యం తో ఆసుపత్రి భవనాలని అత్యంత ఆధునికంగా నిర్మాణముని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పూర్తీ చేసి వైద్యసేవలు ప్రారంభించటం తోపాటు,అలాగే ఆప్రాంగణంలోనే అనుబంధంగా 125 సీట్లతో మెడికల్ కళాశాల, క్వార్టర్లు, హాస్టల్ భవనాలు పూర్తి అయ్యాయి. తరువాత వచ్చిన వైఎస్సార్ సిపి ప్రభుత్వం పైప్ లైన్ నిర్మాణము పూర్తి చేసి నీరందించాల్సింది పోయి పైప్ లైన్ కోసం ముందు ప్రభుత్వం కేటాయించిన ఆ 7 కోట్ల రూపాయలు దారిమళ్ళించింది. ఫలితంగా సామర్థ్యం ఉండి కూడా కేవలం నీటిసరఫరా లేనందున ఇన్ పేషంటలను 350 లోపే చేర్చుకోవటంతో సరిపెట్టాల్సి రావటం దురదృష్టకరం అని చెప్పక తప్పదు.ఈ చర్య తో ప్రభుత్వం పేదలకు మేలైన చౌక వైద్య సేవలు పొందే వీలు లేకుండా ద్రోహం చేసిందని పలువురు అప్పట్లోనే ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 సం. ముందే చంద్రబాబు నాయుడు స్థలం, రాష్ట్రము వంతు గా సమాకూర్చాల్సిన చుట్టూ ప్రహరీగోడ, విద్యుత్ లైన్లు,అంతర్గత రోడ్లు వెయ్యకుంటే, తరువాత వచ్చిన ప్రభుత్వం కేవలం వున్న 7కోట్ల నిధులే దారిమళ్లిస్తే ఇంకా స్థలంకేటాయించటంతో పాటు ఇన్ని పనులు చేయటం సాధ్యమా? పైగా ఇప్పటికి కూడా ఎయిమ్స్ రావటం కూడా బాధ్యత తెలియని పాలకుల వలన ఆంధ్రులకు కలగానే మిగిలేదని చెప్పాలి.షుమారు 1800 కోట్ల వ్యయం చేసి ఆధునిక వైద్య విజ్ఞాన సంస్థ నిర్మించినప్పటికీ పాలనా విలువ తెలీనివారి చర్యతో పైప్ లైన్ వెయ్యకపోవటం తో ఎయిమ్స్ పాలకమండలి చొరవ తీసుకుని తాడేపల్లి, మంగళగిరి, విజయవాడ పురపాలక సంఘాలనుండి ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి వైద్యసేవలు సాధ్యమైనంత రీతిలో అందించారు. ఈ నీటికోసం ఎయిమ్స్ షుమారు 3 కోట్ల వరకు మూడు పురపాలక సంఘాలకు బాకి పడింది.చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో భగీరదుడు వచ్చినట్లుంది. ఈ నీటి సమస్య తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ఎయిమ్స్ సీ ఈ వో తో చర్చించి అవసరమైన విషయాలు తెలుసుకుని పైప్ లైన్ వేసే పనులు ప్రారంభించటం తో పాటు మంగళగిరి ఎయిమ్స్ ని జాతీయ స్థాయిలో మూడవ స్థానం లోకి తేవటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కాగా ఎయిమ్స్ ఇప్పుడు సంపూర్ణంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే పరిపూర్ణ వైద్యశాలగా అభివృద్ధి చెందింది.ఆఖరికి ఈ మధ్యన చేపట్టిన ముగ్గురికి కిడ్నీల మార్పిడిని కూడా నూరు శాతం విజయవంతంగా అదికూడా పేషంట్లకు ఖర్చులేకుండా ఆరోగ్యశ్రీ కార్డు మీదే చేసినట్లు, కిడ్నీ దాతలు, మార్పిడి జరిగిన పేషంట్లు సంపూర్ణ ఆరోగ్యంతో వున్నారు, పైగా వీరికి సంవత్సరం పాటు మందులు ఇవ్వటం జరుగుతుంది అని అస్పత్రి అధికారప్రతినిధి డా కే. వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.ఈ కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్సలతో పాటు మరిన్ని క్లిష్టమైన సర్జికల్ అంకాలజి,పిడియాట్రిక్ సర్జరీ, న్యూరాలజి, న్యూరో సర్జరీ, ఆర్థోపేడిక్స్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ, తదితర క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తీ చేసిన ఎయిమ్స్ త్వరలో బైపాస్ హార్ట్ సర్జరీలు కూడా ప్రారంభించనుంది, ఇప్పటికే ఇద్దరు కార్డియాలజీ శస్త్రచికిత్స నిపుణులు ఢిల్లీ నుండి మంగళగిరి ఎయిమ్స్ లో పదవి బాధ్యతలు చేట్టారు.అలాగే ఆరోగ్యశ్రీ కార్డు వున్న వారికి ఉచితంగా ఆంజియోగ్రామ్, కార్డులేనివారికి కేవలం 4 వేలతో ఆంజియోగ్రామ్ చెయ్యటం జరుగుతోంది. ఎయిమ్స్ చుట్టూ కొండలు కొండలపై పచ్చని దట్టమైన చెట్లుతో వాతావరణం ఆహ్లాదకరగా వుండి పేషంట్లకు మరింత త్వరగా స్వస్థత చేకూర్చే ఈ ఎయిమ్స్ ఇప్పుడు అన్ని విభాగాల్లో సంపూర్ణ వైద్యసేవలు అందించే వైద్య విజ్ఞాన సంస్థగా పరిపూర్ణత పొందింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్రుష్టి పెట్టారు కనుక జాతీయ స్థాయిలో మూడవ స్థానమే కాదు మరింత అగ్రస్థానంలోకి వచ్చినా రావచ్చు. కారణం కావలసినంత ప్రాంగణం,ఆధునిక విశాల భవనాలు, అర్హత కలిగిన వైద్య నిపుణుల బృందం, సమర్థులైన చైర్మన్,డైరెక్టర్, ఇతర అధికారులు,అత్యంత ఆధునిక పరికరాలు, యంత్రాలు ఉండగా, దీనికి అవసరమైన ఏమి చెయ్యాలో అది సమకూర్చే రాష్ట్రప్రభుత్వం ఉండటమే! ఇక ఆరోగ్యం కార్పొరేట్ వైద్యం కంటే ఎంతో చౌకగా ప్రపంచ స్థాయి సూపర్ వైద్యశాలలో సేవ లు పొంది అదనపు ఆర్థిక వ్యయం తగ్గించుకునే అవకాశ ం రోగుల చేతుల్లోనే వుంది.



చలాది పూర్ణచంద్రరావు
సీనియర్ జర్నలిస్ట్

# విక్రమాదిత్య మహారాజు..

ఒక రాత్రి తన జాతకం వ్రాయబడిన కాగితాన్ని చదువుతుంటే ఆయనకు ఒక అనుమానం వచ్చింది. నేను పుట్టిన రోజే ప్రపంచంలో అనేకమంది పుట్టివుంటారు. కానీ వాళ్ళంతా రాజులు కాలేదు... నేనే ఎందుకయ్యాను ? ఈ గొప్ప స్థానం నాకే ఎందుకు దక్కింది ? మరుసటిరోజు రాజసభలో పండితుల ముందు ఇదే ప్రశ్న పెడితే వాళ్ళు చెప్పిన జవాబు రాజుకు సత్రుంప్తిని ఇవ్వలేదు. అపుడు ఒక వృద్ధ పండితుడు రాజా ! ఈ నగరానికి తూర్పున బయటవున్న అడవిలో ఒక సన్యాసి వున్నాడు. ఆయనను కలవండి. మీకుజవాబు దొరుకుతుంది అన్నాడు. రాజు అక్కడకు వెళ్ళాడు. అపుడు ఆ సన్యాసి బొగ్గు తింటున్నాడు...అది చూసి రాజు ఆశ్చర్యపోయి,తన ప్రశ్న ఆయన ముందు పెట్టాడు .... ఆయన ఇలా అన్నాడు... ఇక్కడికి మరో నాలుగు మైళ్ళ దూరంలో ఇలాంటిదే మరొక గుడిశె ఉంటుంది. అందులో ఒక సన్యాసి ఉంటాడు ఆయన్ను వెళ్లి కలవండి... అని అంటాడు రాజు నిరాశపడినా... అలాగే రాజు రెండవ సన్యాసి కోసం వెళ్ళాడు. రాజు ఆయన్ని చూసినపుడు ఆ సన్యాసి మట్టి తింటున్నాడు...రాజు కాస్త ఇబ్బందిపడ్డాడు. కానీ తన ప్రశ్ననైతే రాజు సన్యాసిని అడిగాడు.కానీ ఆ సన్యాసి రాజు మీద తీవ్ర కోపంతో గట్టిగా అరచి... ఇక్కడి నుండి వెళ్ళిపో... అని కసురుకున్నాడు. రాజుకూ కోపం వచ్చినా సన్యాసి కాబట్టి సహనం తో ఆయన్ని ఏమీ అనలేదు. వాపసు



వెళుతుంటే ఆ సన్యాసి రాజుతో ఇలా అంటాడు....ఇదే దారిలో వెళితే ఒక గ్రామం వస్తుంది. అక్కడ ఒక బాలుడు చని పోవడానికి సిద్ధంగా వుంటాడు... వెంటనే అతన్ని కలవండి అని చెబుతాడు. రాజుకంతా గందరగోళంగా వుంటూంది. అయినా అక్కడికెళతాడు. అక్కడ చనిపోవడానికి సిద్ధంగా వున్న ఆ అబ్బాయిని కలిసి తన ప్రశ్న అడిగాడు. అపుడు ఆ అబ్బాయి అన్నాడు రాజా ! గత జన్మ లో నలుగురు వ్యక్తులు ఒక రాత్రి అడవిలో దారితప్పివుంటారు.ఆకలేస్తే వాళ్ళ దగ్గరున్న రొట్టెలు తిందామని చెట్టుక్రింద ఆగివుంటారు. తినబోతుంటే అక్కడికి బాగా ఆకలేసి , నీరసంగా వున్న ఒక ముసలి వ్యక్తి వచ్చి తనకూ కొంచెం ఆహారం ఇవ్వమని అడిగితే ఆ నలుగురిలో మొదటీ వాడు కోపంతో... " నీకు నా రొట్టెలు ఇస్తే నేను బొగ్గు తినాలా ? " అని కసురుకొంటాడు రెండవ వ్యక్తిని అడిగితే.... " నీకు ఈ రొట్టెలు ఇస్తే నేను మట్టి తినాల్సిందే " అని వెటకారంగా అంటాడు.... మూడవవాడు కూడా... ఏమీ నేనిచ్చే ఈ రొట్టెలు తినకపోతే ఈ రాత్రికి చస్తావా ? " అని నీచంగా పరుషంగా అంటాడు " కానీ నాల్గవ వ్యక్తిని రొట్టె ఇస్తావా అని అడుగుతే... ఇతను మాత్రం " తాతా నీవు చాలా నీరసంగా వున్నావు. ఈ రొట్టె తిను , " అని తాను తినబోతున్న రొట్టెను ఇచ్చేసాడు. ఆ నాల్గవ వ్యక్తి ఎవరో కాదు... మీరే ! మీరే... రాజా ! " అని అన్నాడు. రాజు దిగ్భ్రాంతి కి లోనయ్యాడు. రాజా ! మీరు చేసిన పుణ్యం వల్ల రాజుగా జన్మించారు. అనవసరమయిన మీమాంసలతో కాలం వృథా చేయక ప్రజలను కన్న తండ్రి వలె పాలించు... అని చెప్పి ఆ అబ్బాయి కనులు మూసినాడు.

సేనాధిపత్యం రమేష్

# సమయ పాలనతోనే జీవితంలో విజయం

మనిషి జీవితంలో సమయ పాలన విజయాలకు పునాది కావాలి తల్లి తండ్రులుతమ పిల్లలకు ఇచ్చే అత్యుతమబహుమతులు సమయ పాలన ఆత్మస్థైర్యంధైర్యంవజ్ర సంకల్పం పట్టుదల అంకితభావం కార్యశీలత విజయ సాధన జిజ్ఞాస పనులు వాయిదా వద్దు అనుకున్న పనులు చేయడమే ముద్దు పిల్లలు తమ బాల్య దశలో తమ జీవిత లక్ష్యాలను తామే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకునే నైపుణ్యాలను సృజనాత్మకత వాతావరణాన్ని సృష్టించాలి తల్లి తండ్రులు పిల్లలకు మానవీయ విలువలు నేర్పాలి పనులలో ప్రాధాన్యతలు నిర్ణయించుకొనే స్వయం చాలక శక్తిని ఉద్దీపన చేయాలి పనుల ప్రాధాన్యత బట్టి సమయాన్ని ఏవిధంగా కేటాయించాలో నేర్పాలి సమయమే ధనం సమయానుకూల స్పందనా శక్తి సమస్య పరిష్కారానికి సొంత ఆలోచనలను పిల్లల్లో ప్రేరేపించాలి స్వయం నిర్ణయ శక్తిని ప్రోత్సాహించాలి సమస్యల పరిష్కారానికి నైపుణ్యాలను పెంపొందించాలి స్వశక్తితో ఎదిగేట్లు పిల్లలను పెంచాలి భవిష్యత్తులో మానవీయ సంభంధాలకు మెరుగైన జీవితానికి కుటుంబ వ్యవస్థ బహుముఖ పాత్ర పోషించాలి.

నేదునూరి కనకయ్య

# వీరవనిత రాణీ ఝూన్సీ లక్ష్మీబాయి

భరతమాత నుదుట సింధూరం, భరతమాత దాస్య శృంఖలాలను తెంచడానికై యుద్ధభూమిలో ఆంగ్లేయులను ప్రాణభయంతో పరుగులెత్తించిన చవీరవణిత, తన తుదిశ్వాస వరకు భారతీయ సంస్కృతిని, పౌరుషాన్ని కాపాడిన "మణికర్ణిక" వీరనారి ఝాన్సీ లాక్ష్మీభాయ్. చిన్నపుడే తల్లి చనిపోయింది. తండ్రి పెంచాల్సిన పరిస్థితి. అతి చిన్న వయసుల్లోనే పెళ్లి చేసారు. విషాదం పుట్టిన కొడుకు చనిపోయాడు. ఆ బాధను తట్టుకోలేక భర్త మరణం. అడుగడుగునా కష్టాలు. దత్తత కొడుకు ను వీపున కట్టి, ఒక చేతిలో ఖడ్గం, మరో చేతిలో గుర్రపు కళ్లెం పట్టుకొని యుద్ధం లోకి దిగింది. కన్న తల్లిల తన రాజ్యాన్ని, రాజ్య ప్రజలను రక్షించాలని బ్రిటిష్ వారితో వీర పోరాటం చేసింది. ఇప్పటికి మనము ఆమె గురుంచి పాఠ్య పుస్తకాలలో చదువుకుంటున్నాం.చమనందరికీ ఆమె స్ఫూర్తి దాయకం. ధైర్యము, పరాక్రమము, మరియు వివేకము అన్ని కళకలిసిన ఆమె గూర్చి చెప్పాలంటే మాటలు సరిపోవు. భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా మహిళా సమూహాన్ని తయారు చేసిన గొప్ప వనిత. మొట్టమొదటి స్వతంత్ర పోరాటంలో పోరాడిన వీరవనిత, ఆమె చేసిన త్యాగాలు ఎప్పటికి మరువనివి. కానీ చివరకు వీర మరణం పొందింది. ఆమె మరణము పై ఎన్నో అనుమానులున్నాయి. బ్రిటిష్ వారి తూటాలకు బలి అయ్యిందా? లేక తనకు తానే ఆత్మ హత్య చేసుకుందా? గ్వాలియర్ యుద్ధంలో దొరికిన శవము ఆమెది కాదు అని బహిరంగ ప్రకటనే జరిగింది. .. ఆమె మరణం వెనుక ఉన్న అసలు కథ ఏంటి? ఆ వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి గూర్చి ఈ రోజు తెలుసుకోపోతున్నాం.ఝాన్సీ లక్ష్మీబాయి' అసలు పేరు చమణికర్ణిక. మహారాష్ట్ర కు చెందిన సతారలో 1828వ సంవత్సరము నవంబరు నెల19 వంశంలో జన్మించింది. ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే మరియు భాగీరథీబాయిలు, వీళ్ళది సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. కానీ ఆమె తల్లి రాణి నాలుగేళ్ళ ప్రాయంలో ఉన్నపుడే కన్ను మూయడం తో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది.ఇలాంటి క్లిష్ట సమయంలో బాజీరావు పీష్వా మోరో పంత్, ఝాన్సీ లక్ష్మీబాయి బిఠూర్ కు పిలిపించి ఆశ్రయమిచ్చి వాళ్ళని ఆదుకున్నాడు. బాజీరావు కు సంతానం లేకపోవడంతో నానా సాహెబ్ అనే బాలుని దత్తత చేసుకున్నాడు. నానా సాహెబ్ యొక్క పినతండ్రి కుమారుడు రావు సాహెబ్ వీరిద్దరూ లక్ష్మీబాయిని తమ చెల్లెలిగా చూసుకునేవారు. వీరుముగ్గురూ కలిసే కత్తిసాము, గుర్రపుస్వారీ, తుపాకీ పేల్చడం వంటి విద్యలన్నీ నేర్చుకునేవారు. ఖడ్గం ధరించి, కళ్ళెం బిగించి గాలి విసురుకు ఉవ్వెత్తుగా ఎగిరే కురులతో గుర్రపు స్వారీ చేస్తూ నానా సాహెబ్ వెంట మనూబాయి కూడా దుసుకొని పోయేది.ఇక ఆమె చవివాహం విషయానికొస్తే.....1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసులోనే వివాహమైంది. దీంతో అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి పిలిచారు. లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. కానీ ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్ను మూయడం తో లక్ష్మీబాయి, గంగాధరరావులు దామోదర్ రావు అనే పిల్లవాడిని దత్తత తీసుకొన్నారు. కన్న కుమారుడి మరణం నుంచి తేరుకోలేక, పగిలిన హృదయముతో చాలా బాధపడుతూ ఆ తర్వాత గంగాధర్ చనిపోయాడు.హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా,దామోదర్ రావు , గంగాధర్ రావుకు రక్త సంబంధం కానందువలన సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. రాణి దీనికి ఒప్పుకోలేక లండన్ కోర్టులో దావా వేసింది. కానీ కేసును కోర్టు కొట్టివేసింది. ఆంగ్లేయులు రాణి మీద కక్ష పెంచుకొని గంగాధర్ రావు తీసుకున్న అప్పుకు వారి రాజాభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమె వెంటనే



ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళాల్సిందిగా ఆదేశించారు. కానీ రాణి అందుకు సమ్మతించలేదు. తాను ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళేది లేదని ప్రతిజ్ఞ పూనింది.రాణి ఝాన్సీ పట్టణంని బ్రిటిష్ వారికీ ఇవ్వకూడదని చపోరాటానికి సిద్దపడింది. 1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మలిచింది .లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమకూర్చి సైన్యాన్ని బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇచ్చింది .1858లో బ్రిటిష్ సైన్యం ఝాన్సీని ముట్టడించడం ప్రారంభించింది. ఆమె తన బలగాలను తన చుట్టూ ఏర్పరచుకొని బ్రిటిష్ కి వ్యతిరేకంగా చాలా భయంకరంగా యుద్ధం చేసింది. రెండు వారాల పోరాటం తర్వాత చలక్ష్మిబాయి బలగాలు బలహీనమవడంతో బ్రిటిష్ వాళ్ళు నగర గోడలను చీల్చుకొని నగరాన్ని చేజిక్కించుకోగలిగారు. కానీ రాణి మాత్రం మగ వేషంలో దత్తత తీసుకున్న చిన్న బిడ్డను వీపున తగిలించుకుని వారి కన్నుగప్పి పారిపోయింది.ఆ తర్వాత కల్పి అనే ప్రదేశానికి చేరుకుని చతాంతియా తోపే అనే విప్లవ కారునితో చేయి కలిపి మరింత బలగాన్ని పెంచుకుంది. రాణి మరియు తాత్యా తోపే గ్వాలియర్ కు వెళ్లి తమ తిరుగుబాటు చేసి గ్వాలియర్ మహారాజ సైన్యాన్ని ఓడించి తమ బలగాలతో వాళ్ళను పూర్తిగా నశించి పోయేలా చేసిందట. కానీ బ్రిటిష్ వారు తరువాత మళ్ళి కపటోపాయముతో గ్వాలియర్ కోటను ఆక్రమించుకొన్నారు. 1858 జూన్ 17లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది.చయుద్ధంలో ఝాన్సీమరణించలేదా?....కానీ ఈమె యుద్ధం లో మరణించలేదని, ఝాన్సీ కోట నుండి తప్పించుకున్నాక ప్రతాప్ గడ్ రాజు ఆశ్రయమిచ్చి, అక్కడి నుండి నేపాల్కి వెళ్లే ఏర్పాట్లు చేసాడట. మరియు 1915 లో సహజ సిద్ధంగ మరణించిందని చెప్తుంటారు. ఇంకా చెప్పాలి అంటే బ్రిటిష్ బుల్లెట్స్ కి మరణించించింది. అచ్చం ఝాన్సీలక్ష్మి భాయ్ ల ఉండే ఝల్కారిబాయి అని. ఝాన్సీలక్ష్మి భాయ్ మహిళా సైన్యం లో ఉండే గొప్పవనిత ఝల్కారిబాయి అని "ఝాన్సీ పై రాణి" అనే పుస్తకం లో ప్రపంచానికి తెలియ పరిచారు.స్త్రీ శక్తి దివాస్ గా స్వాతంత్ర్య సమర యోధురాలు,బ్రిటిష్ వారిని గడగడలాడించినఝాన్సీ లక్ష్మీబాయి జయంతి జరుపుతున్నారు.అమెరికా వార్తాపత్రికలో....అమెరికా వార్తాపత్రిక వారు 100ఏండ్లబికింద ఝాన్సీరాణీ ధీరత్వాన్ని గుర్తించి ఆమెను హీరోయిన్ ఆఫ్ ద వార్ అనగా యుద్ధ నాయకురాలు అని సగర్వంగా ప్రకటించింది.చరిత్ర లో ఝాన్సీ లక్ష్మీబాయి గొప్పతనాన్ని గుర్తించి భారతీయులుగా గర్వించాలి.చివరగా ఆమె పోరాటానికి గుర్తుగా వీర వనిత ఝాన్సీలక్ష్మి భాయ్ గుర్రం పైన కూర్చున్నట్లుండె కంచు విగ్రహాలు ఝాన్సీ మరియు గ్వాలియర్ లో ఏర్పాటు చేసారు.

# పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజె ముందుంటుంది

**మనందరం ఐక్యముగా ఉందాం**

**మన సమస్యల కోసం పోరాటం చేసి సాధిద్దాం**

**25 మంది పాత్రికేయులు ఎ. పి.యు.డబ్ల్యూ.జె. సభ్యత్వం తీసుకోవడం చాలా సంతోషం**

**ధర్మవరం డివిజన్ ఎ. పి.యు. డబ్ల్యూ.జె. అధ్యక్షుడు జాన్ పాటి మోహన్**





**చెన్నేకొత్తపల్లి నవంబర్ 20 (అంధ్రపత్రిక):** పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఎ. పి.యు.డబ్ల్యూ.జె.ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీ సత్యసాయి జిల్లా లోనివి ధర్మవరం డివిజన్ ఎ. పి.యు.డబ్ల్యూ. జె అధ్యక్షుడు జాన్ పాటి మోహన్ అన్నారు.బుధవారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలోని ఎంఆర్‌సి కార్యాలయంలో దేవేంద్రరెడ్డి (ఆంధ్రజ్యోతి) అధ్యక్షతన చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన ప్రింట్ & ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు ఎ. పి. యు.డబ్ల్యూ.జె యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి ధర్మవరం డివిజన్ నుండి ముఖ్య అతిథులుగా ధర్మవరం డివిజన్ ఎ.పి.యు.డబ్ల్యూ. జె.అధ్యక్షులు జాన్ పాటిమోహన్, ప్రధాన కార్యదర్శి అజయ్ చౌదరి,సహాయ కార్యదర్శి గురు ప్రసాద్‌లు హాజర య్యారు. ఈ సమయంలో చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన 23 మంది పాత్రికేయులు, రామగిరి మండలానికి చెందిన ఇరువురు పాత్రికేయులు కలిపో మొత్తం 25 మంది పాత్రికేయులు సభ్యత్వం తీసుకున్నారు.వీరిలో ఒక్క సీనియర్ పాత్రికేయ మిత్రుడు జిల్లా కమిటీ సభ్యులకు సభ్యత్వ రుసుమును ముందుగానే ఇచ్చియున్నారు. ఈ సందర్భంలో అధ్యక్షుడు జాన్ పాటి మోహన్, ప్రధాన కార్యదర్శి అజయ్ చౌదరిలు మాట్లాడుతూ మనందరం ఐఖ్యముగా వుందామని, మన సమస్యల పరిష్కారానికి ఎ.పి.యు.డబ్ల్యూ.జె ముందుంటుందని అన్నారు.మన సమస్యల పరిష్కారానికి మనందరం కలిసి పోరాటం చేసి సాధించుకుందాం అన్నారు. మనలో మనకు చిన్న, చిన్న మనస్పర్థలు ఉంటే వాటిని మరచిపోయి ఐక్యం గా వుందామని అన్నారు. ఈ రెండు మండలాల నుండి 25 మంది పాత్రికేయులు ఎ.పి.యు.డబ్ల్యూ.జె యొక్క సభ్యత్వం తీసుకోవడం చాలా సంతోషంగా వున్నదని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు జాన్ పాటి మోహన్, ప్రధాన కార్యదర్శి అజయ్ చౌదరి, ఉపాధ్యక్షుడు రాచెర్ల రామకృష్ణ, (అంధ్రపత్రిక ) సహాయ కార్యదర్శులు గురుప్రసాద్, మహనందరెడ్డి(వార్త) నాగేంద్ర (హెచ్ ఎం టి వి) దేవేంద్రరెడ్డి (ఆంధ్రజ్యోతి ) ఎ. ప్రవీణ్ కుమార్ (ఆంధ్రప్రభ ) డి. వెంకటరెడ్డి(బహుజన ) ఎస్. ఇలియాజ్ (సాక్షి టి.వి) జె.మురళి ( సాక్షి) ఎం. రమేష్ (కె5 టి వి) పి. శ్రీనివాసరెడ్డి ( పెన్నా టైమ్స్ ) (శ్రీనివాసులు ఉన్నాడు), డిష్ వెంకటేష్ ( ఐ. న్యూస్), పి.మల్లికార్జున (వెటరన్ ) పుల్లన్న (ఆర్.టి.ఐ), రవి (అనంతభూమి), ఇ. మురళి (10 టి.వి) వి. సుధాకర్ రెడ్డి,( ప్రజాశక్తి), నారాయణ స్వామి (మనం), ఆర్ గణేష్ (ఎన్. టి.వి), వేణు ( బిగ్ టి.వి ) ఉమా మహేశ్వరి రెడ్డి (స్వతంత్ర టి.వి),శీనా ( ఇ వార్త), షమీ (మహాటివి) రామగిరి మండలానికి చెందిన నరేష్ (ఎ. బి.ఎన్ టి వి) ఎం.అశోక్ ( సాక్షి) వీరంతా ధర్మవరం డివిజన్ లో ఎ. పి.యు.డబుల్యూ. జె యొక్క సభ్యత్వాన్ని పొందారు.

## గండికోటలో వసూలు చేస్తున్న అక్రమ టోల్ గేట్ వసూలు రద్దు చేయాలి : డివైఎఫ్ఐ



**గండికోట, నవంబర్ 20 (అంధ్రపత్రిక):** ప్రపంచ పర్యాటక కేంద్రం అయిన గండికోటలో గత కొద్ది నెలలుగా వసూలు చేస్తున్న అక్రమ టోల్ గేట్ వసూలు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు. బుధవా రం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ కి ఆర్డివో కార్యాలయం నందు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక కేంద్రం అయిన గండికోటను చూడటానికి ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు వస్తున్నారన్నారు.కానీ వచ్చిన పర్యాటకులకు టోల్ గేట్ ద్వారా గండికోట ఎంట్రీ లో టోల్ గేట్ పెట్టి వ్యక్తికి ఒక రేటువాహనాలకు ఒక రేటు,సెలవు దినాలలో మరో రేటు పద్ధతిలో చార్జీలు వసూలు చేస్తున్నారు అన్నారు.రోజు వందల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారన్నా రు.వచ్చిన వారికి టోల్ గేట్ ద్వారా డబ్బు వసూలు చేయడంతో టూరిస్టులు అసహనం వ్యక్తం చేస్తున్నారు దీని ద్వారా సుదూర ప్రాంతాల నందు వచ్చి వారికి ఇబ్బంది కలుగుతుందని పిల్లల స్కూల్ బస్సులలో,ఇతర వాహనాలలో వచ్చే వారు మళ్ళీ రావాలంటే ఆలోచనలో పడుతున్నారన్నారు.దీని ద్వారా పర్యాటకులు రాకపోకలు తగ్గే ప్రమాదం వుంది అన్నారు.ఎక్కడా లేని విధంగా ఇక్కడ వసూలు చేయడం విడ్డూరంగా వుంది అన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్ర,ఇసాక్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ కాటమ గోరంట్ల గురువుల గురుపూజ మహోత్సవం

**- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు**

నందికొట్కూరు, నవంబర్ 20 ఆంధ్ర పత్రిక, కార్తీక మాస బహుళ పంచమి సందర్భంగా ఓర్వకల్లు మండలం, పుడిచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ పాద పూజ్య శ్రీ సద్గురు కాటమ గోరంట్ల గురువుల వారి శ్రీ గురు పూజ కార్యక్రమం, బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై సద్గురు శ్రీ గురుపూజ 16వ ఆరాధన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు, పరమ పూజ్య శ్రీ శ్రీ కాటమరామకృష్ణ స్వామిఆధ్వర్యంలో గురుపాదుక ఆశ్రమంలో స్వామివారి పల్లకి సేవ, గీతా పారాయణం, ప్రముఖులచే సత్సంగం, తీర్థ ప్రసాదాలు వితరణ భోజన కార్యక్రమం నిర్వహించారు, ప్రవక్తలు ప్రబోధించిన ఆధ్యాత్మికవిషయాలు,ప్రవచనాలు, సూక్తులు, నేటి సమాజంలో మానవుని జీవన విధానం, పరివర్తన ఎలా ఉండాలని క్షుణ్ణంగా వివరించారు అనంతరంసాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించారు, ఆధ్యాత్మిక శోభతో పుడిచెర్ల గ్రామం సంతరించుకుంది, సద్గురు శిష్య బృందం అధిక సంఖ్యలో హాజరై ఆరాధన ఉత్సవాన్ని జయప్రదం చేశారు.

## భూసేకరణ భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అతిథిసింగ్

**నష్టపరిహారం అక్రమార్కులకు వెళ్ళింది**



**పోరుమామిళ్ల నవంబర్20 (ఆంధ్రపత్రిక):** బెంగుళూరు- అనంతపురం వయా శింగరాయ కొండ మీదుగా అమరావతికి నూతనంగా మంజూరైన ఆరు రోడ్ల జాతీయ రహదారి ఎన్ హెచ్167బి జాతీయ రహదారుల నిర్మాణం భూసే కరణలో జరిగిన అక్రమాలపై,జరుగుతున్న పనులను బుధవారం కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఆమె నేరుగా భాదితులను విచారించారు. పోరుమామిళ్ల మండలం బొప్పాపురం చెన్నారెడ్డిపేట బ్రహ్మంగారి మఠం మండలంలోని ముడుమాల వెంకటాపురం ప్రాంతాల్లో రోడ్డు పనులు తనిఖీ చేశారు.జాతీయ రహదారి నిర్మాణంలో భూములు మేము కోల్పోతే సిద్దు గురివిరెడ్డికి ఏవిధంగా నష్టపరిహారం ఇస్తారని కనీసం అధికారులు మాకు చెప్పలేదని రైతులు జాయిం ట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.మరి కొందరి మాభూములకు నష్ట పరిహారం చెల్లించలేదని,దళారులు ఏది చెబితే అది రాస్తున్నారని పిర్యాదు చేశారు. దీంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలా ఎందుకు చేశారని వారికి నష్టపోయిన వివరాలు నాకు పంపితే నష్టపరిహారం మంజూరు చేయిస్తామన్నా రు.పంటలు సాగుచేసుకోవాల్సిన వ్యవ సాయ భూములు ఇంటి స్థలాలకు ఎలా కేటాయించారని తహశీల్దార్ పై మండిప డ్డారు.చెన్నారెడ్డిపేట దగ్గర ఓ వ్యవసాయ భూమి ఇంటి ప్లాట్ లు వేసి జాతీయ రహదారి నిర్మాణంలో పోయాయని నష్ట పరిహారం చెల్లించలేదని యజమాని జాయింట్ కలెక్టర్ కు విన్నవించగా వ్యవసాయ పొలాల్లో ఇంటిప్లాట్లు వేశా రని తహశీల్దార్ ను అడిగారు. దీంతో నాది ఒక్కటే గాదని పోరుమామిళ్ల పట్టణం అంత ఇలానే చేస్తున్నారని చెప్పడంతో ఆమెఅసహనం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్,తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ సుధాకర్ రెడ్డి, విఆర్వోలు,సర్వేయర్లు,హైవే అథారిటీ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ బయట ఎట్టి పరిస్థితుల్లో ట్రాఫిక్‌కి అంతరాయం కలగకూడదు

**వి.వి.నరసింహరెడ్డి కమీషనర్ మరియు రాజగోపాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్**



**బద్వేలు నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** పోరుమామిళ్ళ రోడ్డు నందు గల మార్కెట్ దగ్గర వ్యాపారస్తులు,తోపుడు బండ్ల వ్యాపారస్తులు రోడ్డుకు అడ్డంగా వ్యాపార కార్యకలామాలు సాగించడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందనీ మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి తెలిపారు.ఈ రోజు మార్కెట్ బయట ప్రాంతాన్ని బద్వేలు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో కలిసి కమీషనర్ సందర్శించారు.ఈ సందర్భంగా కమీషనర్ మరియు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రేపు సాయంత్రం లోపు రోడ్డుకు వైపుకు వచ్చే విధంగా ఆక్రమించిన తాత్కాలిక నిర్మాణాలు వారే స్వచ్ఛందంగా తొలగించుకోవలెను. లేనియెడల పురపాలక సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుంది.రైతులు, మార్కెట్ బయట వ్యాపార కార్యకలా పాలు రాత్రి 9:00 దాటిన తరువాత మాత్రమే కొనసాగించవలెను వ్యాపార కార్యకలాపాలు చేసే చోట గానీ పరిసరప్రాంతాలు గానీ అపరిశుభ్రం చేయరాదని కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు బద్వేలు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ లు సత్యనారాయణ ,రవికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కర్నూలు నుండి కోర్టుల తరలింపు తగదు

**-మూడు రోజులపాటు న్యాయవాదుల విధుల బహిష్కరణ...**



**హిందూపురం, నవంబర్ 20 ( ఆంధ్ర పత్రిక ) :** కర్నూలు నుండి లోకాయుక్త, మానవ హక్కుల న్యాయస్థానాలను అమరావతికి తరలింపుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమైన న్యాయవాదులు ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. బుధవారం నుండి మూడు రోజులపాటు విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు ఉన్న న్యాయస్థానాలను అమరావతికి తరలించేందుకు చర్యలు తీసుకోవడం శోచనీయమన్నారు. కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించి న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను దశలవారీగా తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర, సిద్దు, శివశంకర్, మురళి, సంపత్ కుమార్, ఉదయ సింహారెడ్డి, సుధాకర్, మనోహర్ రెడ్డి, ఆసిఫ్, ఆంజనేయులు, మనోహర్, రత్న కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే



కడప నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): జిల్లాలోని వేంపల్లికి చెందిన డాక్టర్ దాసరి రవిశంకర్, శివపార్వతుల కుమారుడు డా"మౌనిష్ ఆల్ ఇండియా కోటలో 2024-25 బ్యాచ్ కు సంబంధించి పీజీలో జనరల్ మెడిసిన్ కర్ణాటక రాష్ట్రంలో సాధించారు.ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు ఎంబిబిఎస్ పాండిచ్చేరిలో శ్రీ లక్ష్మీనారాయణ మెడికల్ కాలేజీ డ్రీమ్డు యూనివర్సిటీలో పూర్తి చేయడం జరిగిందని రోజుకు 16 గంటలు చదివి తన ఆశయాన్ని నెరవేర్చు కోవడం జరిగిందన్నారు ఇష్టంతో చదివితే ఏదైనా సాధ్యమేనని తమ కుమారుని కృషి ఫలించిందని చెప్పారు డా"మౌనిష్ తండ్రి డాక్టరు,తల్లి శివపార్వతి గవర్నమెంట్ హైస్కూల్ తాళ్లపల్లిలో ఇంగ్లీష్ సబ్జెక్టు స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పని చేస్తోంది మౌనిష్ ఎంబిబిఎస్ పూర్తి చేయడంలోనూ,పిజి సీటు సంపాదించడంలోనూ తల్లితండ్రుల కృషి చాలా ఉంది రవిశంకర్, శివపార్వతుల కుమార్తె డా"సాయిశ్రీలక్ష్మి హెూమియోపతి డాక్టర్ గా బెంగళూరులో చదువుతూ ఉంది కుమార్తె,కుమారుడు ఇద్దరూ డాక్టర్లు కావడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని డాక్టర్ రవిశంకర్ శివపార్వతులు తెలిపారు మౌనిష్ సీటు రావడం పట్ల ఆయన బంధుమిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తంచేశారు

## పురం మునిసిపల్ చెర్మన్‌గా బలరామిరెడ్డి బాధ్యతలు స్వీకరణ





**హిందూపురం, నవంబర్ 20 ( ఆంధ్ర పత్రిక ) :** హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా బలరాం రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో వైసీపీకి చెందిన ఇంద్రజ చైర్ పర్సన్ గా ఉండేది. అయితే గత మూడు నెలల క్రితం ఆమె టిడిపిలోచేరి పదవికి రాజీనామా చేసింది. దీంతో ఖాళీగా ఉన్న చైర్మన్ చైర్ పదవిని భర్తీ చేయడానికి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న బలరాంరెడ్డిని చైర్మన్ గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు వైసిపి కి చెందిన 14 వార్డ్ కౌన్సిలర్ బలరాం రెడ్డితో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారోత్సవం గావించారు. తొలుత వేదమంత్రాలతో కార్యాలయంలో గావించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గా బలరాం రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బలరాం రెడ్డిని అధికారులు,మున్సిపల్ సిబ్బంది, వైసిపి నాయకులు పుష్పగుచ్చాల అందించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బలరాం రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అధికారులు కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యాలయంలో అన్నివేళలా అందుబాటులో ఉంటానని సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో మాజీ చైర్మన్ నవీన్ నిశ్చల్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని,వైకాపా నాయకుడు కొండూరు వేణుగోపాల్ రెడ్డితో పాటు కొంతమంది వైకాపా కౌన్సిలర్లు అతని మిత్ర బృందం పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్, రైతుల ఇన్సూరెన్సు పై అవగాహన సదస్సు : ఏంఏఓ రామక్రిష్ణ



గోపవరం నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): గోపవరం మండలం,రాచాయపేట రైతు సేవకేంద్రం నందు రైతులతో డ్రమ్ సీడర్, పంటలకు ఏవిదంగా ఇన్సూరెన్సు చేసుకోవాలని మండలవ్యవసాయ అధికారి రామకృష్ణయ్య సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ పంట నమోదు చేసుకుంటేనే మీకు పంటనమోదు పత్రం ఇవ్వడం జరుగుతుందని ఈ పంట నమోదు అయితేనే మీకు పంటల భీమా ప్రీమియం చెల్లుంచుకోవాలి అలాకాని యెడల మీరు పంటల భీమా కట్టిన కూడా ఉపయోగం ఉండదు, అంతే కాకుండా మీరు ఏ పంట వేస్తారో ఆ పంటను మాత్రమే ఈ పంటనమోదు చేసుకోవాలి ఎందుకు అంటే పై అధికారులు సూపర్ చెక్ చేసిన తర్వాత మాత్రమే మీకు అన్నివిధాలుగా ఉపయోగాలు ఉంటాయి, ప్రతి పంటకు ఒక ప్రీమియం ఉంటుంది అలాగే వరి పంటకు ఎకరాకు 630/- జొన్న పంటకు 315/- మినుములు 285/- పెసర 270/- నువ్వులు 180/- వేరుశనగ 480/-, ప్రొద్దుతిరుగుడు 300/- (ఎకరాకు) పంటరుణాలు తీసుకున్న రైతులు నేరుగా రుణాన్ని రెన్యూవల్ చేసుకోవడం వల్ల ప్రీమియం చెల్లెస్తారు, పంటరుణాలు లేని రైతులు సిఎస్ సి సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చు, అలాగే డ్రమ్ సీడర్ పద్ధతి లొ వరి నాటుకుంటే పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ దిశగా రైతులు అడుగులు వేయవచ్చు, 8-12 కేజీల విత్తనాన్ని ఉపయోగించాలి, నాటు, కలుపు ఖర్చులు తగ్గించవచ్చు అని అయన తెలియజేసారు.ఈ కార్యక్రమం లొ వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, విజయ్, సుబ్బయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడీ రాఘవరెడ్డి దురాగతాలపై చర్యలు

**ఇప్పటికే ప్రాథమిక విచారణలో అక్రమాల నిర్ధారణ**

**45 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి క్రమశిక్షణా చర్యలు**

**శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**



**కడప నవంబర్20 (ఆంధ్రపత్రిక):** కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడీ రాఘవరెడ్డి దురాగతాలపై 45 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తగిన చర్యలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాఘవరెడ్డిపై వచ్చిన ఆరోపణ లపై మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, దువ్వారపు రామారావు, బి.తిరుమలనాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడీ రాఘవరెడ్డి అక్రమాలపై ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందాయి. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తిచేయడం జరిగింది. పలు అక్రమాలు నిర్ధారణ అయ్యాయి. 45 రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తప్పని సరిగా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కడప ప్రాంతీయ విద్యాశాఖ డైరెక్టర్ గా అనేక సంవత్సరాలు రాఘవరెడ్డి పనిచేశారు. విద్యాశాఖలో పనిచేసేవారు సమాజానికి మంచి విద్యాబుద్ధులు, సంస్కారం నేర్పించాల్సిందిపోయి రాఘవరెడ్డి సంస్కారహీనంగా వ్యవహరించారన్నారు. ఉపాధ్యాయులను ఇష్టానుసారంగా ధూషించేవారు. విద్యార్థుల ముందే టీచర్లను అవమానకరంగా మాట్లాడేవారన్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే పనులు చేయడం, ఇష్టానుసారంగా ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణ అధికారిగా ప్రసన్న కుమార్ ను నియమించగా రాఘవరెడ్డి చేసిన నేరాలు-ఘోరాలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లినవారిపై గూండాలతో దాడి చేయించారు. కడప చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు చేయడం జరిగింది. ఇలాంటి అధికారులు విద్యావ్యవస్థలో కొనసాగేందుకు అనర్హులు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పక్కా గృహాలకు దరఖాస్తుల స్వీకరణ

**దరఖాస్తుకు చివరి తేదీ నవంబర్ 30**

**టిడిపినాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేలు నవంబర్20 (ఆంధ్రపత్రిక):** బద్వేల్ నియోజకవర్గంలో (పిఎంఏవై-2) ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో సొంత గూడులేని నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు మంచూరు.సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ఈసందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సొంతిల్లు లేని వారికి గృహ యోగం కల్పించాలని ఎన్డీఏ కూటమి ముందుకొచ్చిందనీ పేద, బడుగు వర్గాల నుంచి రేషన్ కార్డ్, ఆధార్ పత్రాలు, బ్యాంక్ అకౌంట్, చరవాణి సంఖ్య, ఇంటి పట్టా ఆధారాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో స్థానిక గ్రామసచివాలయాల దగ్గరకు వెళ్లి పక్కా గృహాలు లేని వారు ఈ నెల 30ఆఖరిలోపు అర్హులైన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.నియోజవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని మంచూరు సూర్యనారాయణరెడ్డి కోరారు.

## శివాలయం కుంటను ఆక్రమించిన భూ కబ్జారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

**చెరువులు ఆక్రమిస్తున్న పట్టించుకోనటువంటి ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**శివాలయం కుంటను భూకబ్జాదారుల నుండి కాపాడి ఫెనిషింగ్ ఏర్పాటు చేయాలి**

**సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని**



బద్వేలు నవంబర్20 (ఆంధ్రపత్రిక): బద్వేలు పట్టణంలో ఉన్నటువంటి శివాలయం కుంటను భూకబ్జాదారులు ఆక్రమించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి భూకబ్జా దారులపై చర్యలు తీసుకొని వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్) సిపిఎం బద్వేలు పట్టణ నాయకుడు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం సిపిఎం నాయకులతో కలసి కబ్జాకు గురైనటువంటి శివాలయం కుంటను పర్యటించడం జరిగింది.ఈసందర్భంగా సిపిఎం బద్వేలు పట్టణ నాయకుడు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో ఉన్న శివాలయం కుంటను ఈ మధ్యకాలంలో భూకబ్జాదారులు విచ్చలవిడిగా ఆక్రమించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి వారి పైన ఇరిగేషన్ అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు గతంలో శివాలయం కుంటున్న ఆక్రమించినటువంటి వారిపైన ఆర్డీవో కు ఇరిగేషన్ అధికారులకు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు రోజురోజుకు చెరువులు సైతం వదలకుండా భూ బకాసురులు కబ్జాలు చేస్తుంటే వారి పైన ఎందుకు చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు పట్టణంలో రోజురోజుకు కబ్జాదారులు ఎక్కువైపోతున్నారని వారి పైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇరిగేషన్ అధికారుల పైన మున్సిపల్ అధికారుల పైన జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదులు చేస్తామని వారు తెలిపారు ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు స్పందించి శివాలయం కుంటున్న కాపాడి కుంట చుట్టూ ఫినిషింగ్ వేసి కుంటను కాపాడాలని లేనిపక్షంలో శివాలయం కుంటున్న ఆక్రమించిన భూకబ్జాదారులను అరెస్టు చేసిన వరుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు పీ.మోక్షమ్మ పట్టణ నాయకులు ఎస్.కె.ఆదిల్ ఉప్పు లూరు బాలగురయ్యా, బాలస్వామి, పేరయ్య, నరసింహ ,ఖలీల్ ,మాఫీరా, కైరున్ బి ఫాతిమా మాధవి ,చంద్రకళ, ఎస్కే ఫాతిమా, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాకీ పరిశ్రమను మళ్లీ వెనక్కి తీసుకురండి

**అసెంబ్లీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి.**

**ప్రకాష్ రెడ్డి సోదరులు 15కోట్ల కోసం జాకీని వెళ్లగొట్టారు.**

**10వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమను మళ్లీ తీసుకురావాలి**

**అసెంబ్లీలో రాప్తాడు ప్రజల వాణిని వినిపించిన పరిటాల సునీత.**

**పరిటాల శ్రీరామ్ తో కలసి మంత్రులకు వినతి పత్రం అందజేసిన పరిటాల సునీత.**



చెన్నేకొత్తపల్లి నవంబర్ 20( అంధ్రపత్రిక ): రాప్తాడు నియోజకవర్గ ప్రజల వాణిని మరోసారి ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో వినిపించారు. బుధవారం అసెంబ్లీలో జాకీ పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిన అంశం గురించి ప్రస్తావించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన జాకీ సంస్థ రాప్తాడు సమీపంలో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. 2017లో పరిశ్రమ ఏర్పాటు కోసం 27 ఎకరాలను.. ఏపీఐఐసీ ద్వారా ఉత్తర్వులు ఇచ్చినట్టు గుర్తు చేశారు. 129 కోట్లు పెట్టుబడి పెట్టి ఏటా 32.4 మిలియన్ల దుస్తులను తయారు చేసే పరిశ్రమ పనులు కూడా 2018లో ప్రారంభించారన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి.. మిషనరీలను కూడా తీసుకొచ్చిన సమయంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఆసమయంలో అప్పటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు పరిశ్రమ యాజమాన్యం నుంచి 15కోట్లు డిమాండ్ చేశారన్నారు. దీంతో పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిందన్నారు. ఈ పరిశ్రమ వలన సుమారు 6వేల మందికి ప్రత్యక్షంగా 4వేల మందికి పరోక్షంగా మొత్తం 10వేల మంది ఉపాధి కల్పించే అవకాశాన్ని కోల్పోయామన్నారు. జాకీ పరిశ్రమ మళ్లీ ప్రారంభించాలని తెలుగుదేశం పార్టీతో పాటు సీపీఐ నాయకులు కూడా చలో జాకీ పరిశ్రమ కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. పోలీసులు చేత అక్రమంగా అరెస్టులు చేయించారన్నారు. ప్రకాష్ రెడ్డి ప్రోద్బలంతో 40మంది టీడీపీ, సీపీఐ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టించారన్నారు. ఇందులో నాతో పాటు పరిటాల శ్రీరామ్, సీపీఐ రామకృష్ణలు కూడా ఉన్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆ రోజు ఎన్ని ప్రయత్నాలు చేసిన జాకీని తిరిగి తీసుకొచ్చే ప్రయత్నం చేయకపోగా.. వేరే గార్మెంట్స్ పరిశ్రమలు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ నేటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా రాని కారణంగా వృథాగా ఉన్నాయన్నారు. అందుకే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన నేపథ్యంలో గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు కొనసాగిస్తూ.. జాకీ పరిశ్రమ తిరిగి వచ్చేలా చూడాలన్నారు. ఈ విషయంపై మంత్రులు స్పందిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొనివెళ్లి పరిశ్రమలు నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా స్టేడియాన్ని ఏర్పాటు చేయండి

## అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** పుట్టపర్తి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి జిల్లా కేంద్రంలో ఒక అంతర్జాతీయ స్థాయి స్టేడియం ఏర్పాటు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి క్రీడాకారుల సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడలపై ఎంతో ఆసక్తి ఉన్న ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో క్రీడాకారులకు కొదవలేదు కానీ క్రీడా మైదానము లేక పలువురు క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలిపారు.ఈ ప్రాంతంలో హాకీ,ఫుట్ బాల్, వాలీబాల్, కోకో, కబడ్డీ, క్రికెట్, టెన్నిస్ తోపాటు వివిధ క్రీడా రంగాల్లో ఎంతోమంది యువతీ యువకులు రాష్ట్ర స్థాయి,దేశ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ఎమ్మెల్యే సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంచి క్రీడా స్టేడియాన్ని ఏర్పాటు చేస్తే మరెంతో మంది క్రీడాకారులు తయారు అవుతారని ప్రభుత్వానికి వెల్లడించారు.యువతీ యువకులను వివిధ క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆ దిశగా ప్రభుత్వం



ప్రత్యేకంగా ఏమైనా చర్యలు తీసుకొనే అవకాశం ఉందా అని సంబంధిత మంత్రిని అడిగారు.అదేవిధంగా సాధారణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగ నియమకాల్లోనే కాకుండా ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వం క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ప్రకారం వీరికి ఉద్యోగ నియామకాల్లో ఎంత కోటా అమలు చేస్తున్నారో తెలపాలని సభ ద్వారా కోరారు.దేశ రాష్ట్రస్థాయిలో క్రీడ పోటీల్లో రాణించి మెడల్ సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి సౌకర్యాలు,నగదు ప్రోత్సాహాన్ని కల్పిస్తున్నారో వాటి వివరాలను సభ ద్వారా తెలపాలని సంబంధిత మంత్రిని కోరారు.మంచి క్రీడాకారులను తయారు చేయాలంటే వారికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వాల్సి ఉంది.ముఖ్యంగా ఇలాంటి శిక్షణ ఇచ్చే శిక్షకులు నేతాజీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ లో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొంది ఉండాలి.అలాంటిది రాష్ట్రంలో పనిచేసే చాలామంది శిక్షణ ఇచ్చే వారు కేవలం 6 వారాలు మాత్రమే శిక్షణ పొంది ఉద్యోగంలో చేరుతున్నారు.సామర్థ్యం కలిగిన ప్రమాణాలతో శిక్షణ తీసుకొని నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉంది.ఎన్ఐఎస్ ట్రైనింగ్ సెంటర్లో ఇలాంటి వారికి ప్రభుత్వమే అన్ని ఖర్చులూ భరించి అండగా నిలిచి శిక్షణ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా అని ఎమ్మెల్యే అడిగారు.అదేవిధంగా రాష్ట్రంలో వివిధ రంగాల్లో 30 సంవత్సరాలుగా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న వారిని గుర్తించి అలాంటి వారిని ఈ ప్రభుత్వం ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసే అవకాశం ఏమైనా ఉన్నాయా అని సభ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.

## మంచాల వెంకటయ్య మృతి కారణమైన ముద్దాయిలను అరెస్టు చేసిన బద్వేలు అర్బన్ పోలీసులు

బద్వేలు నవంబర్ 20(ఆంధ్రపత్రిక): వ్యక్తిని కొట్టిన కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం బద్వేలులో అర్బన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ తెలిపారు.నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం చాబోలు గ్రామానికి చెందిన మంచాల వెంకటయ్య తండ్రి చిన్నయ్యను కొంత మంది వ్యక్తులు కొట్ట డంతో చికిత్స పొందుతూ చనిపోయాదరని తెలిపారు.ఈ సందర్భంగా ముద్దా యిల వివరములు తెలిపారు ఏ1



గొడుగునూరు క్రిష్ణయ్య తండ్రి చిన్న గోపయ్య ,అబుసాహేబ్ పేట బద్వేలు మండలం కాగా ఎ2. చెప్పలి దినేష్ తండ్రి ప్రసాద్, జాండ్లవరం గ్రామం మైదుకూరు మండలమని తెలిపారు బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబరు కేసులోని ఫిర్యాది అయిన మంచాల వెంకటయ్య తండ్రి చిన్నయ్య వయసు 38 చాబోలు గ్రామం మర్రిపాడు మండలం నెల్లూరు జిల్లా కు చెందిన వాడని తెలిపారు.అతని చెల్లెలు ను మొదటి ముద్దాయి అయిన కృష్ణ, ఇద్దరూ కుటుంబ విషయంలో విడిపోయారని చెప్పారు, ఈ క్రమంలో రెండో ముద్దాయి అయిన చెప్పలి దినేష్ వాళ్ల అమ్మతో వెంకటయ్య చనువుగా ఉన్నాడని ఇద్దరు ముద్దాయిలు సదర విషయాన్ని మనసులో పెట్టుకొని గత 11.08,2024 బద్వేల్ టౌన్ లోని పాత హెచ్పి పెట్రోల్ బంకు దగ్గర 13.08.2024 వ తేది అబుసాపేట గ్రామం నందు అతనిపై కత్తితోదాడి చేసిగాయపరచగా సదరు వ్యక్తి గాయాల పాలయ్యారు దీంతో వెంకటయ్య నెల్లూరు కడప నందు చూపించుకుంటూ ఉండే వారని గత 15. 11. 20 24వ తేదీన కడప రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ చనిపోయినాడని అన్నారు మంచాల వెంకటయ్య చనిపోవడానికి ముద్దాయిలు కారణమని చెప్పారు వాళ్ల తండ్రి చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సదరు కేసులో ముద్దాయిలను బుధవారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ రవి కుమార్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, నాగరాజుసిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 57వ జాతీయ వారోత్సవాలు

**పెద్ద దోర్నాల, నవంబర్20 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల–పెద్ద దోర్నాల 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా డిగ్రీ విద్యార్థులు స్థానిక గ్రంథాలయం సందర్శన (14 నవంబర్ టు 20 నవంబర్) వరకు స్థానిక గ్రంథాలయంలో డిగ్రీ విద్యార్థులు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు పుస్తకాలు స్నేహితుల



లాంటివని,ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవడం వలన విద్యార్థుల్లో ఏకాగ్రత, నైపుణ్యం, పఠనా శక్తి పెరుగుతుందని తెలియజేశారు.మరియు కాంపిటీషన్ ఎగ్జామ్స్ కు ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.తదుపరి విద్యార్థులు వ్యాసరచన క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె .విజయబాబు,యన్. జయసింహ, జి.రమేష్, అతిథి అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథపాలకుడు డి.వి. సుబ్బారెడ్డి,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విజ్ఞాన బాండాగారాలు గ్రంథాలయాలు

**గూడూరు నవంబర్20 (ఆంధ్రపత్రిక):** గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎస్ కే ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ నెల్లూరు చీఫ్ లైబ్రరీ శ్రీధర్ లైబ్రరీ రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రసాద్ , వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ , గ్రంధాలయ అధ్యాపకులుడాక్టర్ విజయ మహేష్ ,కళాశాల అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ సభ్యత్వాలు చేయించుకోవాలి

**పెద్ద దోర్నాల, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారి సారధ్యంలో మండల పార్టీ అధ్యక్షులు యేర్వు మల్లికార్జున రెడ్డి సూచనల మేరకు జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 600 సభ్యత్వాలు పెద్ద దోర్నాల మండలంలోని చింతల అగ్రహారం గ్రామంలో యూనిట్ ఇంచార్జ్ ఈదర



మల్లయ్య ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తి చేయటం జరిగింది. చింతలఅగ్రహారం గ్రామంలో 221,222 బూతులతో గ్రామ నాయకులు చల్లా కాశిరావు, చిట్యాల చలమారెడ్డి,చిట్యాల వెంకటేశ్వర రెడ్డి,బత్తుల వెంకటేశ్వర్లు, నల్లబోతుల వెంకటేశ్వర్లు,బోగెం రమణ,చల్లా హనుమంతు,లు వీరి సహకారంతో 600 సభ్యత్వలు దిగ్విజయంగా పూర్తి చేయటం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ ఇంచార్జ్ కి, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు,బూతు ఇంచార్జ్ లకు,గ్రామ ప్రజలకు, టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు అభినందనలు తెలియజేశారు.

## అభివృద్ధికి దోహదపడండి.. కమిషనర్ శేషాఫణి

**యర్రగుంట్ల నవంబర్ 20(ఆంధ్రపత్రిక):** యర్రగుంట్ల పట్టణ ప్రజలు2024-25 రెండవ ఆర్థిక సంవత్సరమునకు సంబందించి ఇంటి పన్నులు అపరాధ రుసుము (వడ్డీ) లేకుండా చెల్లించుటకు చివరి తేది 31.12.2024, అని, నగర పంచాయతి ప్రజలందరూ గమనించి చెల్లించవలసిన ఇంటి పన్నులు, ఖాళీ జాగా పన్నులు, నీటి పన్నులను తక్షణమే చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. అట్లు చెల్లించనియెడల మీయొక్క నీటి, కొళాయి కనెక్షన్




తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోనబడునని తెలియచేయడమైనది. పన్నుల వసూలు కొరకు నగర పంచాయతి సిబ్బంది మరియు సచివాలయ సిబ్బందితో టీములుగా వేయడము జరిగిందని వారు మీ యొక్క ఇంటి పన్ను మరియు నీటి పన్ను ఇతర పన్ను బకాయిలను మీకు తెలియచేయగలరు.పన్ను చెల్లింపుదారులు యర్రగుంట్ల నగర పంచాయతి ఆఫీసు నందు ఏర్పాటు చేసిన కౌంటర్ నందు లేక సచివాలయము నందు పన్నులు చెల్లిందగరు,నగర పంచాయతి ప్రజలందరూ తాము చెల్లించవలసిన ఇంటి పన్నులు, ఖాళీ జాగా పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను సకాలములో చెల్లించి యర్రగుంట్ల నగర పంచాయతి సంస్థ అభివృద్ధికి సహకరించవలసిందిగా తెలియజేయడమైనది.

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన డిపిఓ పార్వతి

**చౌడేపల్లి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారిని పార్వతి, బుధవారం సందర్శించారు. పంచాయతీ సచివాలయాల కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. 90 రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేసుకుని ఇంటి పన్నులు



వసూలు చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరా పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శుల విధులు బాధ్యతలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి, సోమల, ఎంపీడీవోలు లీలా మాధవి, నారాయణ, ఈవోఆర్డీలు కృష్ణవేణి, లక్ష్మీదేవి, మండలంలోని పంచాయతీ సచివాలయాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే చర్యలు తప్పవు

### గూడూరు పట్టణ సీఐ శేఖర్ బాబు

**గూడూరు నవంబర్ 20(ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలో పోలీసు, పురపాలక శాఖ అధికారులు, సిబ్బంది కలిసి ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి పాతబస్టాండు, ఆసుపత్రి రోడ్డు, ఐసిఎస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో వారు ర్యాలీగా వెళ్ళి ట్రాఫిక్ కు అడ్డుగా ఉన్న



వాహనాలు గుర్తించి చోదకులను హెచ్చరించి అవగాహన కలిగించారు. రహదారులపై వ్యాపారాలు చేసే వారిని గుర్తించి బండ్లు వంటివి వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా ఉండేలా చూడాలన్నారు. పలు దుకాణాల వద్దకు వెళ్ళి యజమానులకు వారు సూచనలిచ్చారు. అనంతరం సీఐ శేఖర్ బాబు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉన్నందున అవగాహన కార్యక్రమం చేపట్టామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు,పోలీసులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బొమ్మలాపురం, చిన్న గుడిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**పెద్ద దోర్నాల, నవంబర్20 (ఆంధ్రపత్రిక) :** పెద్ద దోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో శెనగ, మిరప, మినుము, జొన్న పంటలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మినుము పంటలో ఆకు ముడత



పురుగును గమనించడం జరిగింది. ఈ పురుగు ఆకుల అంచుల వెనుకకు ముడుచుకొని మెలికలు తిరిగి గిడస భారీ రాలిపోతాయి, ఆకులు అడుగు భాగము లోని ఈనెలు రక్తపు ఎరుపు రంగును పోలి ఉంటాయి.ఈ పురుగు నివారణకు ఏస్పేట్ 1 జిమ్ లేదా పిప్రోనిల్ 2యంఎల్, డైమెథోయేట్ 2 యంఎల్,లేదా థయోమెథాక్సం 0.2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.అలాగే మిరప పంటలో కొమ్మ ఎండు తెగులును గమనించడం జరిగింది. ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రామ్స్ లేక డిఫెనాకానాజోలు 0.5 యంఎల్ లేక అజాఆక్సీస్ట్రోబిన్ 1యంఎల్, ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేశారు. ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం కింద మినుము -103/,మొక్కజొన్న -105/,జొన్న -60/,ఎండుమిరప -525/,వరి -215/,శెనగ -368/,ఎకరానికి రైతులు పంటలకు భీమా సిఎస్ సి సెంటర్ నందు నమోదు చేసుకోవాలని, నమోదు కు ఆఖరు తేది 15-12-2024వ తేదీ వరకు రైతులు తప్పకుండ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ చైతన్య కుమార్, విహెచ్ఏ నీలా నాయక్,వివిఏ హరిజన నాయక్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టార్ బాలిన్‌లు పంపిణీ

**చౌడేపల్లి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు టర్పోలిన్ పట్టాలు పంపిణీ చేశారు. స్థానిక ఐకెపి భవనంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ చే తీసుకురాబడిన, టార్ బాలిన్ పంటలను ఏపిఎం సుబ్రహ్మణ్యం, ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. వరి పోతదశలో ఉన్న సమయంలో రైతులు ఈ టార్పాలిన్ పట్టాలను సద్వినియోగం చేసుకోవాలని, ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం



కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు,రైతులు పాల్గొన్నారు.

## నూతన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కార్యాలయం ప్రారంభం

**గూడూరు నవంబర్ 20(ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు కార్యాలయాన్ని బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు అరుణ్ కుమార్ జైన్ ప్రారంభించారు.అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్దానిక రైల్వే స్టేషన్ కు వచ్చిన



ఆయనకు రైల్వే అధికారులు ఘన స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ లో ఉన్న బుకింగ్ కౌంటర్ ను జీ.ఎం పరిశీలించారు. బుకింగ్ కౌంటర్ కు సంబంధించిన వివరాలను చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ కు వివరించారు. అనంతరం స్టేషన్ ను ఆయన అధికారులతో కలిసి పరి శీలించారు.ఆవరణలో మొక్కలు నాటారు. ప్లాట్ ఫారాలు పరిశుభ్రంగా ఉండేలా స్దానిక అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సూచిం చారు. అనంతరం రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ.. నూతన కార్యాలయాన్ని ప్రారంభిం చామన్నారు. ప్రయాణికులకు మెరుగైన వసతులు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఐ.జి అరోమా సింగ్ ఠాగూర్,డీ.ఆర్.ఎం నారేంద్ర పాటేల్, అధికారులు మధుసూదన్ రావు, చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న వనభోజన మహోత్సవం

**హిందూపురం, నవంబర్ 20 (ఆంధ్ర పత్రిక) :** హిందూపురం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న పట్టణంలోని లక్ష్మీపురంలోవెలసిన గాయత్రి దేవాలయంలో కార్తీక మాసం వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రతి ఏడాది కార్తీకమాసం ఆఖరి ఆదివారం నిర్వహించే వనభోజన మహోత్సవ కార్యక్రమం ఈ ఏడాది ఆదివారం నిర్వహించే 13వ వనభోజన మహోత్సవ కార్యక్రమం అని తెలిపారు. వేదమంత్రాలతో ఆలయంలో ఏకవార రుద్రాభిషేకం, తులసి దామోదర పూజ,లోక కళ్యాణం కోసం శ్రీ గిరిజా కళ్యాణం మహోత్సవం, మహిళా మండలి వారిచే వడి బియ్యం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్రాహ్మణులందరూ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని వారు కోరారు.

## చిరు వ్యాపారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**గూడూరు నవంబర్ 20(ఆంధ్రపత్రిక):** గూడూరు మునిసిపాలిటీ కార్యాలయము నందు డిజిటల్ ఫైనాన్స్ ఫోన్ పే, గూగుల్ పే ,పేటీఎం, క్యూఆర్ కోడ్ వంటి వాటిపై వీధి వ్యాపారులకు అవగాహన కలగజేయాలని గూడూరు మునిసిపల్ కమీషనర్ అన్నవరపు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్వానిది బీ, స్వాభిమాన్ బీ, గురించి వివరిస్తూ పి.ఎంస్వనిది పథకం



క్రింద మొదటి విడతలో కేవలం పది వేల రూపాయలు మాత్రమే లోన్ వస్తుందని ఎవరూ లోన్ తీసుకోకుండా ఉండవద్దని తరువాత 20, 50 వేల రూపాయలు ఇలా విడతలు వారీగా తిరిగి చెల్లించిన తరువాత లోన్ అమోంట్ పెరిగిపోతుంది అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఏపీజీ.బిడిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గురుస్వామీ మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశం పెట్టిన జనధన్ యోజన, పి.ఏం సురక్ష భీమా యోజన, పి. ఎం జీవన్ జ్యోతి భీమా యోజన వంటి స్కీమ్ లలో ప్రతి ఒక్కరూ చేరాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య, చందన, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ఒప్పంద జీవోలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని

# సిఐటీయు రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ డిమాండ్ చేశారు

**కర్నూలు నవంబర్ 20(ఆంధ్రపత్రిక):** ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు రాష్ట్ర ప్రతినిధి బృందంతో 9 ఫిబ్రవరి 2024 న రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పంద జీవోలను అమలు చేయాలని కోరుతూ ఆశాల వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ఆశాల వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి బాయి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు నిర్మలమ్మ గౌస్ దేశాయ్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరావు ఆశాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివలక్ష్మి సిఐటియు జిల్లా నాయకులు విజయ రామాంజనేయులు ఆర్.నరసింహులు మోహన్ కల్లూరు మధు లు పాల్గొని మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించ నందున పోరాటాలకు సిద్ధమైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కార్మిక నాయకత్వంతో 9 ఫిబ్రవరి 2024 న చేసుకున్న ఒప్పంద జీవోలను అమలు చేయనందున అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని కార్మికులందరి ఇంటికి పంపించారని టీడీపీ నాయకులు మా ప్రభుత్వం వస్తే న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినందున అధికారం పొంది ఆరు నెలలు కావస్తున్న హామీలు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదం పక్కనపెట్టి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అభివృద్ధి నినాదాలు చేయడం తప్ప కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు రిటైర్మెంట్ కు 62 సంవత్సరాలు చేసి ఆశా వర్కర్లకు మాత్రం 60 సంవత్సరాలకే ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా ఇంటికి పంపించడం బాధా కరమన్నారు.ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్నందున ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా



ఇతర పనులను కూడా ఆశా వర్కర్లతో చేయిస్తూ అధిక వతిడికి గురి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం ఇవ్వాల్సిన 21 రికార్డ్స్ నోట్ బుక్ ను ఇవ్వకపోగా ఆశాలను రికార్డ్స్ తెచ్చుకోని రాయమనడం అనారోగ్యముతో సెలవులు అడిగితే ఇవ్వకుండా క్లినిక్ లో రెండు పూట్ల రిజిస్టర్లో సంతకాలు చేయమని ఒత్తిడి చేయడం ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెయ్యి మందికి ఒక ఆశా వర్కర్ ఉండాలని ఉంటే 5000 వేల మంది ప్రజలు ఉన్న ఒకే ఆశా వర్కర్స్ తో పనిచేయడం ఆశా వర్కర్లను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.వారు మాట్లాడి ముగించిన తర్వాత కలెక్టర్ ఆఫీసు నుండి డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు వందల మంది ఆశాలు ర్యాలీగా వెళ్లి బైఠాయించడంతో డిఎం అండ్ హెచ్ ఓ గారు వినతి పత్రం తీసుకొని నా పరిధిలో ఉండే సమస్యలు ఇప్పటి నుండి గ్రామ సచివాలయాలలో డ్యూటీలు వేయమని క్లినిక్ సెంటర్ల రిజిస్టర్ లో రెండు సార్లు సంతకాలు చేయవలసిన అవసరం ఉందని అర్బన్ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు వారు నివాసం ఉండే ప్రాంతానికి బదిలీ చేసే విధంగా ఆలోచిస్తామని పి. హెచ్.సి



సెంటర్లో డాక్టర్ గారితో సెలవులు తీసుకోవచ్చని ఆశా వర్కర్లకు ఆర్థిక భారం లేకుండా 21 రికార్డ్స్ నోట్ బుక్ ను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇచ్చే ఈ విధంగా మాట్లాడతానని ఎన్ సి డి సర్వేలు ఆశా వర్కరే కాకుండా మిగతా అధికారులను కలిపి టీం వర్క్ చేసే విధంగా కలెక్టర్ గారితో మాట్లాడి అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన రిటైర్మెంట్ ఏసీ 62 సంవత్సరాలు పెంచి ఐదు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కనీస వేతనం 26 వేల రూపాయలు వర్కర్స్ అందరికీ సంక్షేమ పథకాలు ప్రమోషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు మహమూద్ కుమార్ కోడుమూరు మండల సిఐటియు కార్యదర్శి ఈరన్న ఆశా వర్కర్స్ ఆఫీస్ బేరర్స్ జ్యోతి సువేద రమీజాబీ అనిత కాంతమ్మ అలివేలమ్మ త్రివేణి మాధవి కోసిగి ఆశా వర్కర్లు వెంకటమ్మ సుజాత సోనియా శ్రీదేవి మూకమ్మ కె.ఫాతిమా బసవ లింగమ్మ రాధమ్మ సి.సుజాత భారతి జి.సుజాత ఈరమ్మ లక్ష్మి మరియు ఆశా వర్కర్స్ అందరూ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు నవంబర్ 20(ఆంధ్రపత్రిక):** గుడూరు పట్టణం లోని గమల్ల పాలెం ప్రాంతంలో ఉన్న ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు.ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలి అన్నారు.



ఈ కార్యక్రమంలో సతీమణి మహేశ్వరి, ఉష ఆశ్రమ నిర్వహకురాలు కళ్యాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బ్రహ్మంగారిమఠం,నవంబర్20, (ఆంధ్రపత్రిక ) : కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని బి కోడూరు మండలం తుమ్మలపల్లిగ్రామంలో వెళ్లిబోయిన నారాయణ అన్నకుమారుడు వెళ్ళిపోయినపరమేశ్వర వ్యాపార పరంగా మైదుకూరుకు పోయి తిరిగి వస్తుండగా బి మఠం మండలం రాణి బాయ్( టోల్గేట్ ) దగ్గర యాక్సిడెంట్ జరిగింది. ఈయాక్సిడెంట్లు వెళ్లిబోయిన నారాయణ లారీని ఢీకొని అక్కడక్కడ చనిపోవడం జరిగింది అన్న కుమారుడు అయినటువంటి పరమేశ్వర్ ప్రథమ చికిత్స అనంతరం కడప రిమ్స్ కు తరలించడం జరిగింది.

## 22న కోసోంగుడ ప్రధానోపాధ్యాయులు

# విలియంకేరికి ఘన సన్మానం

### పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పరశురామ్..



దుంబ్రిగూడ ,నవంబర్20, (ఆంధ్రపత్రిక ) : కించుమండ పంచాయతీ కోసోంగుడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీతల .విలియంకేరి ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్న కారణంగా 22 శుక్రవారం విద్యా కమిటీ సభ్యులు, మరియు మా గ్రామస్తులందరూ పాఠశాల ఆవరణలో సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. మాస్టారు మా గ్రామ పాఠశాలకు 2015 వ సంవత్సరంలో జాయిన్ అయ్యారు. 9 సంవత్సరాలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారని అదే విధంగా గ్రామస్తులతో కలిసి మెలిసి మా కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఉన్నారని అందువల్ల ఆయన సేవలను గుర్తించి ఘన సన్మానం చేస్తున్నామని విద్యా కమిటీ చైర్మన్ సాకేరి పరశురామ్ తెలిపారు.

## పేదలకు ఒక ఓ న్యాయం

# అగ్రవర్ణాలకు ఒక న్యాయమా......?



వెదురుకుప్పం,నవంబర్20, (ఆంధ్రపత్రిక ) :వెదురుకుప్పం మండలం చవటగుంట ఆర్ అండ్ బి రోడ్డు ఆనుకుని ప్రభుత్వ స్థలంలో అగ్రవర్ణ కులస్తులు , ఉన్నత వర్గానికి చెందిన వారు ....బిల్డింగులు కట్టుకుంటే వాటిని కూల్చకుండా..... పేదవారి ఇల్లును కూల్చడమే మీ లక్ష్యమా....? అంటున్న బాధితు కుటుంబం పేదవారు చిన్న గుడి వేసుకుంటే ఒప్పునీ ప్రభుత్వం మా ఇంటికి పోల్చవద్దు మహాప్రభు అని పోలీసులు కాలు మీద పడి బోరును వినిపిస్తున్న బాధిత కుటుంబం. మాకు సెంటు స్థలం లేదు గత ఎన్నో ఏళ్ల నుంచి మేము ఇక్కడే జీవిస్తున్నాము. మా కడుపు కొట్టకండి.... పేదవారి కడుపు కొడితే మీకేం వస్తుంది అయ్యా.... మా ఇంటిని కోర్చకండి అయ్యా అని ప్రాధేయ పడుతున్న మహిళ బాధితు కుటుంబం ప్రాధేయపడిన ఇంటిని కూల్చివేత పనులను ప్రారంభిస్తున్న పోలీసులు ప్రభుత్వ స్పందించి బాధితు కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా సంఘసంస్కర్తలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వైస్సార్సీపీ కురుబ విభాగం రాష్ట ప్రెసిడెంట్గా శివ



హిందూపురం, నవంబర్20, (ఆంధ్రపత్రిక ) :వైస్సార్సీపీ కురుబ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మునిసిపల్ కౌన్సిలర్ శివ నియమితులు అయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా నన్ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు ఉషా చరణ్ కు, హిందూపురం వైకాపా ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డికి శివ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన మునిసిపల్ చైర్మన్ బలరామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వైస్సార్సీపీ నాయకులు



హిందూపురం, నవంబర్20, (ఆంధ్రపత్రిక ) :హిందూపురం మునిసిపల్ చైర్మన్ గా బలరామిరెడ్డి బుధవారం భాద్యతలు చేపట్టడంతో పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి చైర్మన్ ఛాంబర్ లో మర్యాద పూర్వకం కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వైయస్ఆర్సీపీ కార్యకర్త కురుబ రామచంద్రప్పను పరామర్శించిన వైస్సార్సీపీ నాయకులు వేణురెడ్డి



హిందూపురం, నవంబర్20, (ఆంధ్రపత్రిక ) : హిందూపురం రూరల్ మండలం కొటిపి గ్రామంలో వైయస్ఆర్సీపీ కార్యకర్త కురుబ రామచంద్రప్పను నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి దీపిక భర్త వేణు రెడ్డి పరామర్శించారు. టిడిపికి చెందిన ఒక నాయకుడుని తిట్టాడని, టీడీపి పార్టీని ఇష్టానుసారంగా మాట్లాడారు అని చేయని తప్పుకు 4 రోజుల నుంచి పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇబ్బందులకు గురి చేస్తుండడంతో విషయం తెలిసిన వెంటనే వేణు రెడ్డి సీఐతో మాట్లాడి కురుబ రామచంద్రప్పను విడిపించారు. ఈ సందర్బంగా వేణు రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించింది వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై కేసులు పెట్టమని కాదు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల కష్టసుఖాలను తీర్చమని అధికారం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, సీనియర్ నాయకుడు బసిరెడ్డి, సర్పంచ్ సరస్వతి ఆదెప్ప, కౌన్సిలర్లు మహేష్ గౌడ్, నాగరాజు, కొటిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి, శనివారం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, సంతోష్, రమేష్, జగన్, రామాంజనేయులు, సిద్ధప్ప, శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

# కడపలో టిడిపి సభ్యత్వ నమోదు

### జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస రెడ్డి



కడప నవంబర్20, (ఆంధ్రపత్రిక ) :నగరంలోని అశోక్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఇందులో టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 100/- తో టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి రెండు సంవత్సరాల పాటు 5 లక్షల విలువగల ప్రమాద భీమా సదుపాయం కల్పిస్తామని చెప్పారు ఆపదలో ఉన్న వారి కుటుంబాలకు అండగా ఉండడానికి టీడీపీ పార్టీ కృషి చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారి సమస్యలను శ్రీనివాస రెడ్డికి విన్నవించారు. వాటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలలో అడిషనల్ ఈవో ఆకస్మిక తనిఖీలు







తిరుమల, నవంబర్20, (ఆంధ్రపత్రిక ) :టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి బుధవారం సాయంత్రం తిరుమలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంబీ రోడ్డులోని అన్నపూర్ణ హెూటల్ భవనాన్ని పరాశీలించారు. అనంతరం దుకాణాల లైసెన్సులను స్వయంగా తనిఖీ చేశారు. ఒక టీ దుకాణంలో టీ సేవించి ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ అన్నపూర్ణ హెూటల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పరిశీలించడం జరిగిందన్నారు. ఇంజినీరింగ్ అధికారుల నివేదిక ఆధారంగా భవనంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఒకే లైసెన్సుతో రెండు మూడు ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, లైసెన్సులను డిజిటలైజేషన్ చేసి దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలో అనధికారికంగా వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, ఎలక్ట్రికల్ డిఇ ఎస్.చంద్ర శేఖర్, వీజీవో సురేంద్ర, రెవెన్యూ ఏఈఓ నారాయణ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు నిర్లక్ష్యానికి అందరూ బాధ్యులే నిరుద్యోగులతో చంద్రబాబు చెలగాటం

### ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి

కడప నవంబర్20, (ఆంధ్రపత్రిక ) : కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో అన్ని రాజకీయపార్టీల నిర్లక్ష్యం నిరుద్యోగుల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాట మాడుతున్నాడని ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ఆరోపించారు. బుధవారం కడప కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపిస్తోందని అన్నారు. మోడీ అపద్దాలతో కాలంగడుపుతూ దేశాన్ని అధోగతి పాలుచేశారని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తోనే దేశంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు అప్పటి ముఖ్యమంత్రి, తన తండ్రి వైఎస్ రాజశేఖ రరెడ్డి రాయలసీమ అభివృద్ధి కోసం కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేసి కొంత మేరకు పనులు ప్రారంభించారని తెలిపారు. ఆయన లేక పోవడం వల్ల అభివృద్ధి కుంటుపడి కడప ఉక్కు నిర్లక్ష్యానికి గురైందని మండిపడ్డారు తర్వాత 2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ చంద్రబాబు కడప మీద కక్షతో పేరుకు మాత్రమే భూమిపూజ చేసి వదిలేశారని చెప్పారు ఆ తర్వాత 2019 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని అయినా ఆయన కూడా సొంత జిల్లాపై శ్రద్ధ చూపకుండా మరోచోట భూమి పూజ చేసి వదిలేశారని చెప్పారు అధికారంలోకి వచ్చిన ప్రతి ఒక్కరూ భూమి పూజకే పరిమితం అయ్యారని విమర్శించారు ఇందులో ముందుగా కాంగ్రెస్ శ్రేణులు చేతిలో టెంకాయలు పట్టుకొని నిరసన తెలిపారు ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేరుకూరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి,నగర అధ్యక్షుడు టికె అఫ్జల్ ఖాన్, అసెంబ్లీ ఇన్ చార్జి బండి జకరయ్య, నాయకులు సయ్యద్ సలావుద్దీన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎన్. సుశీల్ కుమార్, ప్రసాద్ గౌడ్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# దళిత సర్పంచ్ పై రాజకీయ కక్ష...వివక్ష

**అక్రమ కేసులు బనాయింపు**

**గ్రామం నుండి వెలివేత..!**

**పొరుగుర్లో దాక్కోవాల్సిన దుస్థితి**

**పోలీసులు చుట్టూ తిరిగిన న్యాయం దొరకని దైన్యం**

**రాష్ట్ర ఎస్సీ కమిషన్కు బాధితుడు ఫిర్యాదు**



రామకుప్పం ,నవంబర్20, (ఆంధ్రపత్రిక ) : రామకుప్పం తెదేపా ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష పార్టీలపై పగబట్టింది. కక్ష సాధింపులకు తెగబడుతోంది. నాయకులు రెచ్చిపోతున్నారు. కార్యకర్తలు విర్రవీగుతున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన దళితులకు రాజ్యాంగ హక్కులు అందడం లేదు. స్వేచ్ఛగా బ్రతికే హక్కును హరిస్తున్నారు...అడపాదడపా ప్రజా ప్రతినిధులుగా ఎంపికైన వారిని వదలడం లేదు... అగ్రవర్ణాల ఆగడాలకు దళితులు బలవుతూనే ఉన్నారు.. చిత్తూరు జిల్లా రామ కుప్పం మండలంలో అధికార మదంతో అగ్రవర్ణాలు రెచ్చిపో తున్నారు. దళిత ప్రజా ప్రతినిధి కుటుంబంపై రాజకియ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో ఓ దళిత ప్రజా ప్రతినిధి కుటుంబాన్ని అధికార పార్టీ అగ్రవర్ణాలు నానా ఇబ్బందులు పెడుతున్న సంఘటన చోటుచేసుకోండి...వివరాల్లోకెళ్తే రామకుప్పం మండలం 89 పెద్దూరు గ్రామపంచాయతీకి గతంలో మల్లిక సర్పంచిగా ఎన్నికయింది. ఎస్సీ రిజర్వుడు స్థానం కావడంతో అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. గ్రామపంచాయతీలో ప్రజల మౌలిక వసతులు తీర్చడం, గ్రామపంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో సాధారణ ఎన్నికల్లో వైకాపా అధికారం కోల్పోయింది. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో అదే గ్రామానికి చెందిన మనోహర్ వగైరాలు ఇతరులు దళిత సర్పంచిని రాజీనామా చేసి రావాలని హుకుం జారీ చేశారు. రకరకాల ఒత్తిడికి గురి చేశారు. ఇందుకు ఆ కుటుంబం ఒప్పుకోలేదు. ఇదే అదునుగా ఆ కుటుంబమే లక్ష్యంగా అధికార పార్టీ నాయకులు రెచ్చిపోయారు. పలు అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేశారు. హత్య,హత్యాయత్నం కేసులు పెట్టి పలు అగసాట్లకు గురి చేశారు. ఆ కుటుంబానికి సంబంధంలేని సంఘటనలపై కూడా సర్పంచ్ భర్త గోవిందప్ప పై కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడ్డారు. ఈ విషయమై కుప్పం,జిల్లా పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధితుడు వాపోయాడు. తనకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేశారు. దళితుడైన తమకు న్యాయం చేయాలని విన్నవించాడు. ఆధునిక యుగంలో దళితులు ఏ స్థాయిలో ఉన్న వివక్ష, రాజకీయ కక్ష నుంచి తప్పించుకోలేకపోతున్నామని వాపోయాడు. అధికార పార్టీ నాయకుల వేధింపులకు తట్టుకోలేక గ్రామం విడిచి బయట బ్రతుకుతున్నామని బాధితులు వాపోయాడు. రాజ్యాంగం దళితులకు ఇచ్చిన హక్కులను సైతం అధికార పార్టీ నాయకులు హరిస్తున్నారన్నారు. దళితులకు రక్షణ లేకుండా పోతోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తన భార్య ప్రజా ప్రతినిధిగా ఎంపిక కావడం గ్రామంలోని అగ్రవర్ణాలకు మింగుడు పడలేదన్నారు. తమకు సంబంధం లేని ఘటనల్లో సైతం తన ప్రమేయం ఉన్నట్లు కేసులు నమోదు చేయించి అక్రమంగా జైలుకు సైతం పంపించారని బాధితుడు ఆరోపించాడు. తన భార్య సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదన్న సాకుతో ఉన్నత అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి చెక్ పవర్ లో సైతం రద్దు చేయించారని కమిషన్కు ఫిర్యాదు చేశాడు. కులం పేరుతో తమ కుటుంబం పై వివక్ష ప్రదర్శిస్తూ వేధింపులకు పాల్పడుతున్న అధికార పార్టీ అగ్రవర్ణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించాలని బాధితుడు కమిషన్ను కోరాడు

## మంద మమతకు అభినందనలు తెలిపిన ఎంఈఓ మస్తాన్ నాయక్



పెద్ద దోర్నాల, నవంబర్20 (ఆంధ్రపత్రిక) : బంగారు బాల్యం పాఠశాలలో వారోత్సవ కార్యక్రమ భాగంలో మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో పెద్ద దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం జడ్పీ హైస్కూల్కి చెందిన తొమ్మిదో తరగతి చదువు తున్న విద్యార్థిని మంద.మమత బాలకార్మికత్వం ఆక్రమ రవాణా రహిత, ప్రకాశంలో మండల స్థాయి, ప్రథమ స్థాయిలో నిలిచినది. డివిజన్ స్థాయిలో మార్కాపురం బాయ్స్ హై స్కూల్లో నిర్వహించిన పోటీలలో పెద్ద దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో మంద మమత 2వ స్థానంలో నిలిచినది. ఒంగోలులో జరిగే ఫైనల్ పోటీలలో పాల్గొనుచున్నది అని జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె.ఝాన్సీ లక్ష్మీబాయి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన మంద. మమతకు దోర్నాల ఎంఈఓ మస్తాన్ నాయక్,పాఠశాల సిబ్బంది లు అభినం దించారు. ఈ బాలికకు గ్రైడ్ టీచర్ గా పాఠశాలలో పనిచేయుచున్న క్రాప్ టీచర్ గా పి. మల్లికార్జున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ౨౦ బందార్లపల్లి పంచాయతీ నందు ప్రజా దర్బార్





రామకుప్పం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) : రామకుప్పం మండల పరిధిలోని 90బందార్లపల్లి మేజర్ గ్రామ పంచాయతీ నందు జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమం గ్రామీణ సమస్యల పరిష్కారం కొరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు ముఖ్యంగా చరకాలంగా గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పేర్కొన్నారు వాటిని చిత్తశుద్ధితో పరిష్కరించాలని ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమం లో కుప్పం కడ ప్రత్యేక అధికారి వికాస్ మరమ్మత్ ఆర్డీవో శ్రీనివాసులు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం టిటిడి బోర్డు మెంబర్ శాంతా రామ్ మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునుస్వామి మండల టిడిపి అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఎంపీడీవో లక్ష్మీకాంతం తాసిల్దార్ బాబు సిఐ మల్లేష్ యాదవ్ రెస్కో ఎండి సోమశేఖర్ నాయకులు చిన్ని కృష్ణ చలపతి జయశంకర్ పెరుమాళ్ ముని రెడ్డి వెంకటరమణ బాలు, సురేష్ మురళి సుబ్రి ఇంకా పలువురు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు

## ఘనంగా రాళ్లపల్లి చిట్టి బాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు



ఐరాల ,నవంబర్20, (ఆంధ్రపత్రిక) : ఘనంగా రాళ్లపల్లి చిట్టిబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు. గురువారం కాణిపాకం లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి పంచామృతం అభిషేకం నిర్వహించి, అన్నతరం కాణిపాకం బస్ స్టాండ్లో నిరు పేదలకు ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అభిమానులు కాణిపాకం మూడు కోడలి రోడ్డు వద్ద భారీ కేకుని కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ వీర అభిమాని వెంకటేష్ యాదవ్, సాయి ధర్మ తేజ్ అభిమాని రిక్కీ, ఉమాపతి, తులసి, తరుణ్, రాళ్లపల్లి చిట్టిబాబు నాయుడు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మాజీ సీఎం జగన్ను

# కలిసిన దొండేటీ నాగేశ్వరరెడ్డి

పెద్ద దోర్నాల, నవంబర్20, (ఆంధ్రపత్రిక ) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యం లో ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్ద దోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామ వాసి దొండేటీ నాగేశ్వర రెడ్డి మర్యాదా పూర్వకముగా కలిసి రాష్ట్రం లో విద్యార్థుల సమస్యలు నిరుద్యోగం గురించి వైఎస్ జగన్ గారికి వివరించడం జరిగింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యార్థి సమస్యల పైన పోరాడుతున్న దొండేటి నాగేశ్వర రెడ్డి ని అభినందించారు.

# గుడిపల్లి నందు ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



గుడిపల్లి నవంబర్20, (ఆంధ్రపత్రిక) :గుడిపల్లి మండల పరిధిలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శాఖా గ్రంథాలయం, గుడుపల్లి నందు ముగింపు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యస్.కె.మణి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదువులకు సంబంధించిన గ్రంథాలయం మీ జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. చదువుతో పాటు ఇతర పుస్తకాలూ చదవాలన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాల అవసరం ఎంతో చెప్పడమే ప్రస్తుత మన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఉద్దేశమన్నారు. పాఠశాలలో పిఇటి ఉపాధ్యాయుడు వ్యాయమం చేయిస్తే అదే గ్రంథాలయాలు మన మెదడుకు పదను పేడుతుందన్నారు అనంతరం ఈ వారం రోజులుగా నిర్వహించిన వారోత్సవంలో డ్రాయింగ్, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు యస్.కె. మణి చేతులు మీదగా బహుమతులు ప్రదానం చేశారు. గోల్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం.బాస్కర్ మాట్లడుతూ గ్రంథాలయాల స్థాపించినవారు యస్.ఆర్. రంగనాధన్ ఆయన గణిత శాస్త్రంలో చదినప్పటికి గ్రంథాలయం పట్ల మక్కువ చూపించారు కాబట్టి ఈ రోజుల్లో కూడా గ్రంథాలయాలు మనకు అందుబాటులో ఉన్నాయి. కావున పిల్లలు పెద్దలు అందరు గ్రంథాలయాన్ని వాడుకోని మంచి జ్ఞానం పెంపోదించుకోవాలని కోరారు. రిటైర్ టీచర్ ఆర్. శ్రీరాములు మాట్లడుతూ పిల్లలకు ప్రతిరోజు దిన వార పక్ష పత్రికలతో పాటు పాఠశాలలో గురువులు చెప్పిన పాఠాలను విని చక్కగా చదువుకోవాలన్నారు. ప్రస్తుత మన ముఖ్యమంత్రి చదువులకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో వివిధ కార్యక్రమాలలో పాల్గోని కార్యక్రమం విజయవంతం చేసిన పెద్దలకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని గ్రంథాలయాధికారి సుగుణమ్మ తెలిపారు.

## జీడీ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ సభ్యత్వ నమోదు



పాలసముద్రం, నవంబర్20, (ఆంధ్రపత్రిక) : మన ప్రియతమ నాయకుడు జీడీ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్లి ఆదేశాల మేరకు మన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వ కార్యదర్శి శ్రీ భీమనేని చిట్టిబాబు నాయుడులి సూచనలకు జీడి నెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలం ఆముదాల పంచాయితీ LN పురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని చేస్తున్న జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి మరియు బూత్ కన్వీనర్ టి , అరుల్ నాధన్, ప్రభాకర్ నాయుడు, రామ నాయుడు, మోహన్, భద్రాచలం, లోకానదా నాయుడు హేమాద్రి, రుద్ర, పురుషోత్తం, మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల తరపున పోరాడాలి

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని, వారు ఎమ్మెల్యేలుగా కొనసాగేందుకు అనర్హులని "బీసీ యువజన పార్టీ" అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. అందరూ రాజీనామా చేసి, కనీసం సగం మంది గెలిచినా మీ డిమాండ్ కు ప్రజల మద్దతు ఉన్నట్లేనని సవాల్ చేశారు.ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని పార్టీలకు, నాయకులకు మీ ద్వారా ఓ గొప్ప కనువిప్పు కలిగింది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని విర్రవీగి.., అధికార మదంతో వ్యవహరించి... అవినీతితో సహా అధికార దుర్వినియోగానికి పాల్పడితే ప్రజలు ఎంతగా తిరస్కరిస్తారో.. ఎంత అధఃపాతాళానికి తొక్కేస్తారో మీ ద్వారానే నిరూపితమైంది..! 151 సీట్లతో గెలిచి నియంత పాలన సాగించి ఆంధ్ర ప్రదేశ్ లో మరో విధానాన్ని ప్రవేశపెట్టి దారుణంగా ప్రజలచేత ఛీత్కరించబడ్డారు. అయినా మీ ఆలోచనల్లో పరిణితి రాలేదు..!మీ పార్టీకి 11 సీట్లు ఇవ్వడం అనేది ప్రజాతీర్పు. దీన్ని గౌరవించి శాసనసభకు హాజరై ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన మీరు.. ప్రజల తరపున పోరాటం చేయాల్సిన మీరు "ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తాను అనే కుంటిసాకుతో".. దాని కోసం వెంపర్లాడుతుంటే ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు నవ్వుకుంటున్నారు. మీకు ఈ ఐదేళ్ల ప్రతిపక్ష హోదా ఎలాగూ రాదు.., మీరు కూడా అసెంబ్లీకి వెళ్లే ఉద్దేశంతో లేరు, కాబట్టి మీరు, మీ పార్టీ ఎమ్మెల్యేలు 11 మంది నైతికంగా ఎమ్మెల్యే పదవులకు అనర్హులు. కాబట్టి వెంటనే మీ అందరూ మీ పదవులకు రాజీనామా చేయాలని "భారత చైతన్య యువజన పార్టీ" డిమాండ్ చేస్తుంది.. మీ పార్టీకి ఈ రాష్ట్రంలో ఇంకా మనుగడ ఉంటుందని మీరు భావిస్తే వెంటనే రాజీనామా చేసి మళ్ళీ ప్రజాతీర్పు కోరండి. మీకున్న ఈ 11 సీట్లలో సగం సీట్లు గెలుచుకున్నా (అంటే కనీసం 5 సీట్లు గెలుచుకున్నా) మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని మా బీసీవై పార్టీ కూడా మీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. మీ పోరాటానికి మద్దతిస్తుంది. కాబట్టి మీరు, మీ పార్టీ శాసనసభ్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# కర్నూలులో ఎపి హైకోర్టు బెంచ్ ఏర్పాటు..?

(మొదటిపేజీ తరువాయి)

సీఎం కార్యాలయం నుంచి న్యాయశాఖకు వచ్చిన లేఖతో ప్రక్రియను న్యాయశాఖ మొదలుపెట్టింది. బెంచ్ ఏర్పాటుకు సంబంధించి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయశాఖ కార్యదర్శి సునీత లేఖ రాశారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలు కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్టులో దాఖలైన కేసులు వివరాలు ఇవ్వాలని న్యాయశాఖ కార్యదర్శి కోరారు. బెంచ్ ఏర్పాటు చేయాలంటే ఈ నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో 4.95 కోట్లు ఉండగా అందులో రాయలసీమలో రీజియన్‌లో 1.59 కోట్ల మంది ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో 25 శాతం మంది ఈ రీజియన్‌లో ఉన్నారని ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్టు బెంచ్‌లు ఏర్పాటు చేశారని అధికారులు గుర్తుచేశారు. రాయలసీమ రీజియన్ నుంచి నేరుగా రాజధానికి వచ్చేందుకు రవాణా సౌకర్యం కూడా సరిగా లేదని అధికారులు పేర్కొన్నారు. హైకోర్టులో ఈ రీజియన్ నుంచి వచ్చిన కేసుల్లో రెండు లేదా మూడు ఏళ్ల కంటే పెండింగ్‌లో ఉన్న వివరాలు కూడా ఇవ్వాలని అధికారులు కోరారు. దీనిపై సమగ్ర సమాచారం ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను న్యాయశాఖ కార్యదర్శి సునీత కోరారు. ఇటీవల న్యాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు, మంత్రివర్గ సమావేశంలో దీనిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు వెల్లడించారు. జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం కింద నెలకు రూ.10 వేలు అందిస్తామని చెప్పారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన ఈ హామీని అమలుచేసే ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

# అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. అయితే ప్రశ్నోత్తరాల విష యంలో సభలో అయోమయం నెలకొంది. ఒక శాఖకు సంబంధించిన ప్రశ్నలు వేరే శాఖలకు వెళ్లడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉభయసభల్లో మంత్రికి ఒకే ప్రశ్న రావడంపైనా మండిపడ్డారు స్పీకర్. ఈ అయోమయానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే స్పీకర్ ఆక్షేపించారు. అధికారులు తమ శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారంటూ స్పీకర్ ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారని స్పీకర్ అడిగారు. అధికారులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే గోదావరి పుష్కరాల పనుల విషయంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రశ్న వెళ్లింది. ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న ఇచ్చారు. దీనిపైనా స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే మంత్రికి ఉభయసభల్లో ఎలా ప్రశ్న వేస్తారని క్వశ్చన్ చేశారు. ఉభయ సభల్లో మంత్రికి ఒకే సమయంలో ప్రశ్న రావడంపై విస్మయం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరుతో ప్రశ్నోత్తరాల సమయంలో సభలో కాసేపు అయోమయ పరిస్థితి నెల కొంది.కాగా.. శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతిపై సంతాప తీర్మానం చేయనున్నారు. రూల్ 344 కింద కూటమి ప్రభుత్వం 150 రోజుల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శాసన సభలో చర్చించనున్నారు. అలాగే ఈరోజు సభలో పలు బిల్లులను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నారు. విశాఖ రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై స్వల్పకాలిక చర్చ జరుగనుంది. అలాగే నూతన మద్యం పాలసీపై సభలో మంత్రి కొల్లు రవీంద్ర స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు.

# అప్పులపై తప్పుడు లెక్కలు..

**అమరావతి,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండగా బడ్జెట్ ప్రవేశపెట్టారని, అసలు లెక్కలు బయటపెట్టకుండా వస్తుందని ఆలస్యంగా పెట్టారని మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్‌పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి సర్కార్ బడ్జెట్ మీద అబద్ధాలు చెబుతున్నారని విరుచుకుపడ్డారు.ముఖ్యంగా బడ్జెట్ ద్వారా బాబు ఆర్గనైజ్డ్ క్రైమ్ తెలుస్తున్నట్లు కనిపిస్తోం దని, హామీలు ఎగ్గొట్టడానికి బాబు అబద్ధాలకు రెక్కలు కట్టారంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. చంద్రబాబు అన్నీ వక్రీకరించి అబద్ధాలు చెబుతున్నారన్నారు. బాబు హయాంలో కన్నా వైఎస్సార్‌సీపీ హయాంలో తలసరి ఆదాయం పెరిగిందని జగన్ స్పష్టం చేశారు. జాతీయ సగటు కన్నా ఏపీ సగటు వృద్ధి రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. లేని అప్పులు ఉన్నట్లుగా అబద్ధాలకు రెక్కలు కట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పే మాటలకు పొంతన ఉండటం లేదన్న జగన్,వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా లక్ష 30వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఆర్టీసీలో 50 వేల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, ఆర్టీసీ కార్మికుల్లో వెలుగులు నింపామన్నారు. 2.66 లక్షల వలంటీర్ల నియామకాలు చేశామన్న జగన్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? అని జగన్ ప్రశ్నించారు.వైసీపీ హయాంలో ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ఆరోగ్యశ్రీ చికిత్సలు పరిమితి 25 లక్షల రూపా యలకు పెంచామన్నారు. గత 4 నెలల నుంచి జీతాలు అందడం లేదని 108 ఉద్యోగాలు ధర్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# చిదంబరానికి హైకోర్టులో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్–మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్–మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది.

# 'మహా'లో ప్రశాంతంగా ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు జారండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఇక్కడ పోలింగ్ జోరుగా సాగుతోంది. ఉదయం 11 గంటల వరకూ 31.37 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# భవిష్యత్ ఎజెండా సిపిఎస్ రద్దు

**న్యూఢిల్లీ,నవంబర్ 20 :** సిపిఎస్ రద్దు ఇప్పుడు ఎన్నికల ఎజెండాగా మారింది. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు లెఫ్ట్ పార్టీలతో పాటు అన్ని వర్గాలు మద్దతుగా నిలుస్తున్నాయి. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగులు ఎవరివైపు మొగ్గు చూపుతారన్న ఆసక్తి పెరిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అంశాన్ని ఎజెండా పైకి తెచ్చారు. ఇక్కడ బిజెపి ఓటమి పాలైతే సిపిఎస్ రద్దుకు సానుకూల పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పుడు దేశంలో ఓపిఎస్ అమలవుతున్న రాష్ట్రాల సంఖ్య ఐదుకు చేరింది. జమిలి ఎన్నికలు వస్తే సిపిఎస్ సమస్యను ఎన్నికల ఎజెండాగా మార్చాల్సిన అవసరముంది.

# టూరిజం పాలసీకి కేబినెట్ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకి కుదిస్తూ చట్ట సవరణ చేశారు. 2024- 25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కటిక్ గ్రూప్ ) మారుస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ టవర్స్ లిమిటెడు ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం లభించింది. ఏపీ టవర్స్ లిమిటెడకు చెందిన మూలధనం, ఆస్తులు, అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు.ఏపీలో భారీగా పెట్టుబడులు.. వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో చంద్రబాబు సర్కార్ ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో.. మంగళవారం సచివాలయంలో అత్యంత కీలకమైన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ఈ ఎస్ఐపిబి తొలి సమావేశంలో 33,966 ఉద్యోగాలు కల్పించే రూ.85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 10 కంపెనీలకు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా భారీ పరిశ్రమలకు భూముల కోసం ల్యాండ్ పూలింగ్ విధానం చేపట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలకు భూములు ఇచ్చే వారికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అదే సంస్థలో ఉద్యోగ, ఉపాధి కల్పించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను సాకారం చేసేలా ఒప్పందాలను నిత్యం ట్రాక్ చేయాలని సిఎం సూచించారు. దేశంలో పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉందని.. ఆ పోటీని తట్టుకుని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 5 సంవత్సరాలు పెట్టుబడులు రాలేదని, ఒప్పందాలు చేసుకున్న వాళ్లు కూడా గత ప్రభుత్వ తీరుతో వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయారని సిఎం గుర్తుచేశారు. ప్రభుత్వాలు తెచ్చే పాలసీలు సమాజంపై అత్యంత ప్రభావం చూపుతాయని పరిశ్రమల వర్గాల అవసరాలు, కంపెనీల మంచి చెడులూ కూడా ప్రభుత్వాలు చూసి పాలసీలు రూపొందించాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చే వారికి గౌరవం ఇవ్వాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వారికి అన్ని రకాలుగా అధికారులు సహకరించాలని సీఎం సూచించారు. పెట్టుబడులు పెట్టేవారిని ప్రోత్సహించేలా ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ పనిచేయాలని.. దాని వల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏ పాలసీ తయారు చేసినా.. ప్రజా ప్రయోజనాలతో పాటు.. పారిశ్రామిక వేత్తల గురించి ఆలోచించాలని.. అప్పుడే పోటీని తట్టుకుని పెట్టుబడులు సాధించవచ్చన్నారు. ఒక పెట్టుబడిపై చర్చ మొదలైతే దాన్ని సాకారం చేసే వరకు ట్రాక్ చేసి దాన్ని ఫలవంతం చేయాలని సూచించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన తొలి మీటింగ్ లో పలు పెట్టుబడులు, ఒప్పందాలపై చర్చించారు. అర్సెలార్ మిత్తల్ స్టీల్ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా 61 వేల మందికి పరోక్షంగా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని సీఎం అన్నారు. ఈ ప్రాజెక్టును 4 ఏళ్లలో కార్యరూపం దాల్చేలా చూడాలని మంత్రులకు సూచించారు. ఇది పూర్తి అయితే ఆ ప్రాంతంలో ఒక కొత్త నగరం ఏర్పాటు అవుతుందని సిఎం అన్నారు. అటు మూలపేట పోర్టు, ఈ స్టీల్ ప్రాజెక్టు పూర్తి అయితే ఆ ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయని సిఎం అన్నారు. పెట్టుబడుల విషయంలో కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరిపి.. అన్ని అడ్డంకులు తొలగించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సూచించారు.

# గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు



**హైదరాబాద్,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** గ్రూప్–1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో–29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్–1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

# జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు..

## ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రశంసలు

**న్యూఢిల్లీ, నవంబర్ 20 :** బ్రెజిల్‌లో జరుగుతున్న జీ20 సదస్సులో ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. భారత విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య జరిగిన భేటీలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగింది. దీనికి ముందు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తనను తాను రాష్ట్రపతి ప్రబోవోకు పరిచయం చేసుకున్నారు. అయితే దీని తర్వాత అధ్యక్షుడు ప్రబోవో ఇచ్చిన సమాధానం భారత విదేశాంగ మంత్రి అంతర్జాతీయ గుర్తింపును బహిర్గతం చేసింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటోకి తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు, ప్రెసిడెంట్ ప్రబోవో ఇలా బదులిచ్చారు, "మీరు నాకు తెలుసు, మీరు ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందారు." దీనిపై ఎస్.జైశంకర్ రాష్ట్రపతికి తల వంచుకుని సంతోషంగా పలకరించారు. జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు, భారతదేశ విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశం ప్రపంచ పాత్రను బలోపేతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు.ఇదిలావుంటే, ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇందులో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న జీ20 సదస్సు సందర్భంగా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలవడం ఆనందంగా ఉందని ప్రధాని మోదీ రాశారు. భారత్–ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైనదన్నారు. వాణిజ్యం, భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా ఇతర రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఇద్దరు నేతలు చర్చలు జరిపారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఆశించిన స్థాయి కంటే అధిక వర్షపాతం నమోదైంది. నెల్లూరు, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కడప, అన్నమయ్య రాయచోటి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. విశాఖ పట్నం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. "హెచ్చరిక: బంగాళాఖాతంలో అల్పపీడనం... పొంచివున్న తుపాను ముప్పు" అటు తమిళనాడులో చెన్నై సహా ఉత్తర కోస్తా జిల్లాలు– చెంగల్పట్టు, కాంచీపురం, రాణిపేట్, తిరుపత్తూర్, కడలూర్, దక్షిణ ప్రాంత జిల్లాలైన విల్లుపురం, తంజావూరు, తిరువరూర్, నాగపట్నం, మైలాడుతురై, పుదుక్కోట్టై, రామనాథపురం, కాళ్లకురిచ్చి, తూత్తుకూడి, దిండిగల్, మధురై, విరుధ్‌నగర్, థేని, తెన్ కాశి, తిరునెల్వేలి, కన్యాకుమారి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఇదే పరిస్థితులు మరోసారి తలెత్తడం ఖాయంగా కనిపిస్తోంది. గురువారం నాటికి బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడబోతోంది. అండమాన్ నికోబార్ దీవులకు దక్షిణ దిశ, దాని పరిసన ప్రాంతాల గగనతలంపై సుమారు రెండు కిలోమీటర్ల ఎత్తున ఈ ఆవర్తనం ఏర్పడటానికి అనుకూల వాతావరణం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. క్రమంగా ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేసింది. ఈ క్రమంలో నవంబర్ 23వ తేదీ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. అల్పపీడనంగా మారిన అనంతరం నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడతుందని పేర్కొంది. దీని ప్రభావంతో ఈ నెల 27, 28 తేదీల్లో ఏపీలోని పలు జిల్లాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏపీతో పాటు తమిళనాడు ఉత్తర ప్రాంత జిల్లాల్లో అంచనాలకు మించిన వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. కొన్ని చోట్ల పిడుగులు పడే ప్రమాదం ఉందని తెలిపింది.

# డిప్యూటీ సీఎం పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

విజన్‌కు తగ్గట్టు పనిచేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా సీఎం కలలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించిన పవన్ .. వైసీపీ హయాంలో జరిగిన నష్టాలను వివరిం చారు. మరో పదేళ్ల పాటు చంద్రబాబు సీఎంగా ఉండాలంటూ కొత్త చర్చకు తెర తీసారు.ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి కావటంతో సాధించిన పురోగతిని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం పవన్ తన అభిప్రాయాలను వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్ని రకాలుగా రాష్ట్రం నష్టపోయిందని విమర్శించారు. పంచాయితీలను నిర్వీర్యం చేసారని ఆరోపించారు. రోడ్లను పట్టించుకోలేదని .. ఇసుక, మద్యం లో దోపిడీ జరిగిందని చెప్పుకొచ్చారు. కూల్చివేతల పైన ప్రజాగ్రహం తీవ్ర స్థాయిలో కనిపించిందని పవన్ వివరించారు.వైసీపీ వ్యవహార శైలి కారణంగానే ప్రజలు కూటమికి మద్దతుగా నిలిచారని పవన్ విశ్లేషించారు. రాష్ట్ర భవిష్యత్తుపై చంద్రబాబు విశ్వాసం పెంచారని చెప్పుకొచ్చారు. ఈ అంశంలో తనకు సీఎం చంద్రబాబు పైన పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏపీ ఆర్థిక వ్యవస్థ ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా అందుకుంటుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేసారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులు ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని 64 లక్షల మంది లబ్దిదారులకు రూ 4 వేల చొప్పున పెన్షన్ అందిస్తున్నామని పవన్ చెప్పుకొచ్చారు. పంచాయితీలను బలోపేతం చేశామని చెప్పారు.అటు కేంద్రం నుంచి రాష్ట్రానికి అవసరమైన విధంగా అన్ని రకాల సహకారం అందుతుందని పవన్ వెల్లడించారు. రాజధాని, పోలవరం తో పాటుగా రోడ్లు – రైల్వే లైన్ల కోసం వేల కోట్లు కేంద్రం కేటాయించిందని వివరించారు. వైపరీత్యాలు వచ్చిన సమయంలో నాయకుడు ఎలా ఉండాలో విజయవాడ వరదల సమయంలో చంద్రబాబు నిరూపించారని ప్రశంసించారు. చంద్రబాబు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పవన్ కోరారు. మరో పదేళ్ల పాటు చంద్రబాబే సీఎంగా ఉండాలంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కొత్త చర్చకు కారణమవుతోంది.

# రష్యా గురిలో అమెరికా ఎంబసీ..?

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా వెల్లడించింది. ఈనేపథ్యంలోనే ఎంబసీని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. నవంబర్ 20న దాడి జరగబోతోందని తమకు కచ్చితమైన సమాచారం. అందిందని వెల్లడించింది. రాయబార కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఎయిర్ అలర్టు ప్రకటించగానే కీవ్ ని అమెరికా పౌరులు షెల్టర్లలోకి వెళ్లిపోవాలని కోరింది.రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ముదురుతున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో రష్యా పైకి దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి ఉక్రెయిన్లు అమెరికా అనుమతివ్వడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లైంది. దీంతో ఆగ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరం చేసే కీలక దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగిఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు.మరోవైపు అమెరికా ఇచ్చిన అనుమతితో ఉక్రెయిన్ ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్) రష్యా పైకి ప్రయోగించింది. ఇందులో ఐదింటిని కూల్చేశామని, మరో దాన్ని ధ్వంసం చేశామని రష్యా ప్రకటించింది. దీంతో పొరుగునున్న ఐరోపా దేశాలు అప్రమత్తమయ్యాయి. చిన్న పిల్లల ఆహార పదార్థాలు, ఔషధాలు, తాగునీటిని నిల్వ చేసుకోవాలని కొన్ని నాటో దేశాలు– తమ ప్రజలకు సూచించాయి.

# క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

(మొదటిపేజీ తరువాయి)

గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 450కుపైనే నమోద వుతోంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళ్ల మంటలు, తలనొప్పి వంటి పలు అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొం టున్నారు. ఇదే సమయంలో పలు నగరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటున్నాయి. దేశంలోని దాదాపు తొమ్మిది నగరాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా మంచి కేటగిరీలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అతి తక్కువ కాలుష్య నగరాల జాబితాలో మిజోరాంలోని ఐజ్వాల్ తొలి స్థానంలో ఉంది. ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 26 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. దీంతో అక్కడి నివాసితులు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఐజ్వాల్ తర్వాత సిక్కింలోని గ్యాంగ్‌టక్, మేఘాలయాలోని షిల్లాంగ్ వరుసగా రెండు, మూడు స్థానాలో నిలిచాయి. ఈ నగరాల్లో ఏక్యూఐ లెవల్స్ వరుసగా 35, 36 వద్ద నమోదయ్యాయి. ఆ తర్వాత అస్సాంలోని గువాహటిలో 40, కర్ణాటకలోని చామరాజనగర్ 41, బాగల్‌కోట్‌లో 42, కేరళ త్రిస్సూర్‌లో 43, అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్లగన్‌లో 51, అస్సాం నాగాన్ నగరంలో ఏక్యూఐ లెవల్స్ 53తో సంతృప్తికరంగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ అత్యంత కాలుష్య నగరాల్లో తొలి స్థానంలో ఉంది. ఇక్కడ గాలి నాణ్యత సూచీ తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 422 వద్ద నమోదైంది. మంగళవారంతో పోలిస్తే.. నేడు ఏక్యూఐ లెవల్స్ 494 నుంచి 422కి పడిపోయింది. అయిన ప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది.

# కడప స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశావు..!

(మొదటిపేజీ తరువాయి)

కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని నిలదీశారు. టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. బుధవారం కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ఆలోచించుకోవాలని షర్మిల అన్నారు. గత ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదన్నారు. కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీగానే గత పాలకులు తయారు చేశారన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివృద్ధి కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో దీన్ని తీసుకొచ్చారని అన్నారు. 10 వేల ఎకరాల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడితో 20 మిలియన్ల టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది ఆయన ఆశయ మని, దీని ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశముందని చెప్పారు. వైఎస్సార్ చనిపో యిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ప్లాంట్ ఊసే లేకుండా చేశారని విమర్శించారు. సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉందని గుర్తు చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే



నిర్మాణం జరిగి ఉండేదన్నారు. ఏపీ పట్ల బిజెపికి చిన్నచూపు ఉందని, ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆ పార్టీ తుంగలో తొక్కిందని షర్మిల ధ్వజమెత్తారు. కడప ప్రాంత అభివృద్ధికి స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుందని, అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకూ సిద్ధం అని షర్మిల అన్నారు. ఇకపోతే సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టేవారిని కఠినంగా శిక్షించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తనతో పాటు వైఎస్ విజయమ్మ, సునీతపై పోస్టులు పెట్టించింది వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి అని పోలీసులు నిర్ధరణకు వచ్చారని.. అలాంటప్పుడు ఆయన్ను ఎందుకు విచారిం చడం లేదని ప్రశ్నించారు. వైకాపా 'సోషల్ సైకో' వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అవినాష్‌ను విచారించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సజ్జల భార్గవరెడ్డి మూల కారణమన్నారు. ఆయన్ను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. అసభ్య పోస్టుల వెనక ఎంత పెద్ద తలకాయలు ఉన్నా.. ఏ ప్యాలెస్‌లో దాక్కున్నా పోలీసులు వదిలిపెట్టవద్దు. పోస్టులు పెట్టిన వారిని మాత్రమే పోలీసులు పట్టుకుంటున్నారు. వారి వెనకున్న వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు.

# గోవా రాష్ట్ర అధికారులతో సమీక్షలో మాగుంట





**ఒంగోలు, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):**గృహ మరియు పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ పర్యటనలో భాగంగా గోవా రాష్ట్రంలోని పనాజీలో గృహ మరియు పట్టణ వ్యవహారాల శాఖ, ఆర్థిక శాఖ, పనాజీ మున్సిపల్ శాఖ, హెచ్‌యూడిసిఓ, సిపిడబ్ల్యూడి, ఎన్‌బిసిసి, ఎన్‌హెచ్‌బి మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ మరియు పలు శాఖలతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మరియు కమిటీ సభ్యులు హైబీ ఈడెన్, సాయోని ఘోష్, మాల రాజ్య లక్ష్మి షా, లవ్లీ ఆనంద్, డా.గుమ్మా తనూజా రాణి, సత్పల్ బ్రహ్మ చారి, కన్వర్సింగ్ తన్వర్, రాఘవ్ చడ్డా, చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా "స్మార్ట్ సిటీ మిషన్", "ఏఎంఆర్‌యూటీ స్కీం", "స్వచ్ఛ భారత్ మిషన్", ప్రధానమంత్రి ఆవాస యోజన, ప్రధాన మంత్రి స్వానిధి యోజన, సిపిడబ్ల్యూడి, ఎన్‌బిసిసి,హెచ్‌యూడిసిఓ పలు అంశాలపై గోవా రాష్ట్ర అధికారులతో సమీక్ష జరిపినారు.





# తిరుమలలో "అన్నప్రసాదం"కు కియోస్క్ మిషన్లు విరాళం

**ప్రారంభించిన టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి**



**తిరుమల, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మిషన్‌ను టీటీడీ ఏర్పాటు చేసింది. ఈ మిషన్‌ను టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ మిషన్ ను కెనరా బ్యాంకు టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సులభతరంగా విరాళం అందిచవచ్చు. రూ.1 నుండి రూ.99,999 వరకు తమకు తోచిన మొత్తాన్ని భక్తులు కియోస్క్ మిషన్‌లోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా విరాళం ఇవ్వవచ్చు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ టీటీడీని పూర్తిగా డిజటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ మిషన్లను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు, లోకనాథం, రాజేంద్ర, కెనరా బ్యాంకు డీజీఎం రవీంద్ర అగర్వాల్, ఏజీఎం నాగరాజు రావు, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో కేంద్రమంత్రి



**తిరుమల,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):**తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం ఉదయం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో, శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరము కేంద్ర మంత్రివర్యులకు, టీటీడీ వేద పండితులు రంగనాయకుల మంటపంలో వేద ఆశీర్వచనం గావించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తిరుమల అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి దర్శనం ఏర్పాట్లు గావించారు.

# రెండేళ్లుగా అపరిష్కృతం.. 24 గంటల్లో పరిష్కారం

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రుణపడి ఉంటాం**

**పవన్ కళ్యాణ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన మెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు..**



**మంగళగిరి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** రెండేళ్లుగా పరిష్కారం కానీ సమస్య 24 గంటల్లో పరిష్కారం అయినందుకు హర్షణ వ్యక్తం చేస్తూ మెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి ధన్యవాదాలు తెలిపారు.'ఔట్ సోర్సింగ్ విధానంలో ఆప్కాస్ ద్వారా ఉద్యోగాల్లో చేరాము. మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 23 నెలలుగా విధులు నిర్వహిస్తున్నాము. విధుల్లో చేరిన నాటి నుంచి వేతనాలు లేవు. అప్పులు చేసి కుటుంబాలు నెట్టుకొస్తున్నాము. మేము పని చేసిన కాలానికి జీతాలు ఇప్పించండి సార్. ఉద్యోగ భద్రత కల్పించండి' అంటూ గత నెలలో మంగళగిరి లోని క్యాంపు కార్యాలయం వద్ద ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఉద్యోగులు తమ సమస్యను తీసుకు వెళ్లారు. సమస్య పరిష్కరిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన 24గంటలలోనే ఏపీసిఓఎస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జీతం బకాయిల సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీనితో మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ క్యాంపు కార్యాలయం వద్దపవన్ కళ్యాణ్‌ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత రెండేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను నాలుగువారాలలోపు పరిష్కరించినందుకుపవన్ కళ్యాణ్‌కు రుణపడి ఉంటామన్నారు. సమస్య పరిష్కారం దిశగా వారి వెంట ఉంది కృషిచేసిన ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు ఉద్యోగస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

**నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు**

**ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది : ఏపీ సీఎం చంద్రబాబు**



**అమరావతి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపా రు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగ లుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయి నా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. "వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదల్కైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం" అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడిరచారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు.

**కార్తీకమాసం నెలరోజులు భక్తుల సహకారంతో**

# పలు కార్యక్రమాలు



గొల్లపూడి ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులను సత్కరిస్తున్న ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్ ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు...

**హైదరాబాద్, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** బుధవారం సాయంత్రం నిజాంపే ట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ప్రముఖులు గొల్లపూడి ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులకు ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు శాలువా కప్పి నూతన వస్త్రాలను బహూకరించి సత్కారం చేశారు. ఆధ్యాత్మిక సేవకులు ఆంజనేయులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పరమేశ్వరుని సేవలో నిమగ్నమైన ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులను సత్కరించడం పరమేశ్వరుని అనుగ్రహంగా భావిస్తున్నామని ఇటువంటి సేవకులను, పాటలు పాడు తున్న గాయకులను ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు సత్కరిస్తామని ఎస్.ఎస్.ఆర్.ప్రకటించారు.



శ్రీశైల మల్లన్న దర్శనానికి పయనం



ఆకాశ దీపం కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు గొల్లపూడి ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులు.

**ఆకాశ దీపం కార్యక్రమం నిర్వహించిన ప్రదీప్, శార్వాణి దంపతులు:**

బుధవారం సాయంత్రం 6.30 గంటలకు ఆలయ అర్చకులు ధ్వజ స్తంభ పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ధ్వజ స్తంభం కార్యక్రమం తమ దంపతుల చేతిమీద నిర్వహించడం మా పూర్వజన్మసు కృతం అని ఆనందం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్ఆంజనేయులు మాట్లాడుతూ కార్తీకమాసం నెలరోజులు భక్తుల సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పలువురు స్వామి వారి సేవకులు, ఉద్యోగ స్తులతో సహా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని వారిని అభినంది స్తున్నామని పేర్కొన్నారు.

**శ్రీశైల మల్లన్న దర్శనానికి పయనం:**

గత 20 రోజులుగా విరామం లేకుండా స్వామి వారి సేవలో పాల్గొంటున్న సేవకులకు బుధవారం కొద్దిగా వెసులుబాటు కలిగింది. దీంతో శ్రీ శైల భ్రమ రాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారిని దర్శించేందుకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ ఆద్వర్యంలో శ్రీయుతులు రాజేశ్వర్, నందకిషోర్, శివ ప్రసాద్, మహేష్, శ్రీరామ్ కుమార్, లీలా మోహన్, సూర్యనారాయణ, సత్యనారాయణ తదితర భక్త బృందం శ్రీశైల మల్లన్న దర్శనానికి బయలుదేరారు.

**నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా**

# ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బత్తుల

**రాజానగరం నియోజవర్గ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ...**



**రాజమహేంద్రవరం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో సమస్యలను, అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తో భేటీ అయి రాజానగరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ భేటీలో ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో త్రాగు నీరు సాగు నీరు, పురుషోత్తపట్నం భూముల నష్టపరిహారం, కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ సమస్యలు, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కాలేజ్ ఆవశ్యకత, హాస్పిటళ్ల అభివృద్ధి, కొత్త హాస్పిటల్ నిర్మాణాలు, రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం, ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌తో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందచేయడం జరిగింది. ఈ భేటీలో చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పెండింగ్ పనులు అలాగే కొత్త పనులు పూర్తి చేస్తాము అని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పనితీరుపై సంతోషం వ్యక్తం చేసారు.

**శ్రీరామచంద్ర ఉత్సవ మూర్తికి అంగుళీ సంధాన**

# సంప్రోక్షణం



**తిరుమల, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**తిరుమల ఆలయంలో బుధవారం ఉదయం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే 2021 సంవత్సరంలో శ్రీరాముల వారి విగ్రహానికి సంబంధించిన ఎడమచేయి మధ్య వేలి భాగంలో చిన్నపాటి భిన్నం ఏర్పడినట్లు గుర్తించారు. అప్పట్లో ఈ వేలుకు బంగారు కవచాన్ని తొడిగి ఏర్పడిన భిన్నాన్ని సవరించమైనది. సాధారణంగా ఇటువంటి చిన్నపాటి భిన్నాలు ఉత్సవమూర్తులకు ఏర్పడినప్పుడు 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే మహా సంప్రోక్షణ కార్యక్రమంలో సవరించడం పరిపాటి. అయితే మహా సంప్రోక్షణ కార్యక్రమం 2018లో టీటీడీ నిర్వహించింది. తదుపరి మహా సంప్రోక్షణ కార్యక్రమం 2030లో జరగనుంది. అందుకు ఐదు సంవత్సరాలకు పైగా సమయం ఉన్న కారణంగా జీయర్ స్వాములు, ఆగమ సలహాదారులు, అర్చకులతో కూడిన కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవ సమయంలో ప్రస్తుత అధికారుల దృష్టికి తీసుకురాగా, సదరు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళ, బుధవారాల్లో శ్రీరాములవారి ఎడమ చేయి అంగుళీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రస్తుత టీటీడీ యాజమాన్యం కూడా అంగీకరించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్సవ విగ్రహాలకు ఎటువంటి దోషం ఉండదని కూడా కమిటీ తెలిపింది. కాగా సంపంగి ప్రాకారంలో జరిగిన ఈ క్రతువుల్లో భాగంగా ముందుగా మంగళవారం రాత్రి వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం కళాపకర్షణ, బింబ వాస్తు, మహాశాంతి తిరుమంజనం, శయనాధివాసం పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం ఉదయం ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి, కళావాహన కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ మూర్తిలో ఉన్న చిన్నపాటి భిన్నాన్ని శాస్త్రోక్తంగా సవరించడమైనది. తిరుమల జీయర్ స్వామీజీల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య తిరుమల ప్రధాన అర్చకులు వేణు గోపాల దీక్షితులు, శ్రీ కృష్ణ శేషాచల దీక్షితులు, గోవిందరాజ దీక్షితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా పునర్వసు నక్షత్రం సందర్భంగా బుధవారం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి భక్తులను అనుగ్రహిస్తారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com